


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప
అన్నమయ్య

ఆదివారం | 1 ఫిబ్రవరి 2026

పేజీలు 8


# టార్గెట్ డెవలప్మెంట్

కోడూరు కొడ్డూర KODURU

## ఆయనది అభివృద్ధి బాట



- ఆరోపణలతో పని లేదు - అభివృద్ధి పనులపైనే దృష్టి
- నమ్మిన ప్రజల కోసం నిరంతరం ప్రజలతోనే
- రైల్వేకోడూరు అభివృద్ధిపై ముక్కా మార్క్..

ప్రస్తుతం రైల్వేకోడూరు నియోజకవర్గంలో జరుగుతున్న దుమారం చూస్తుంటే కూటమి పార్టీలో ప్రతి నాయకుడు ఈ వివాదం పైనే తలమనుకులై ఉన్నారు. అయితే తనకు వివాదాల కంటే రైల్వేకోడూరు అభివృద్ధి తనకు ముఖ్యమని, తను నమ్మి కూటమి అభ్యర్థికి ఓటు వేసిన ప్రజలకు కచ్చితంగా ఇచ్చిన మాటప్రకారం అభివృద్ధి చేసి చూపించాలని లక్ష్యంతో రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జి, కూడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి రైల్వే కోడూరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను జోరుగా కొనసాగిస్తున్నారు.







అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: ఇటీవల ఎమ్మెల్యే వివాదం చూస్తుంటే ఎవరికైనా వణుకుపుట్టేది. అయితే ఎమ్మెల్యే వ్యక్తిగత వ్యవహారాలను సాకుగా చూపి తనను ఇబ్బంది పెట్టాలని చూస్తున్న చాలామందికి రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తనదైన స్టైల్లో రైల్వేకోడూరు నియోజకవర్గంలో అనేక మండలాలలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తూ తన టార్గెట్ ఏంటో స్పష్టంగా తెలియజేస్తున్నారు. ఎమ్మెల్యే వివాదం కారణంగా తనపై వస్తున్న ఆరోపణలను పెద్దగా మిగతా 2లో





# నోరు జారితే తీవ్ర పరిణామాలు

- అనుచిత వ్యాఖ్యలు చేయడానికి అంబటికి సిగ్గుండాలి
- మాజీ మంత్రి హోదాలో దిగజారుడు వ్యాఖ్యలు అంబటికే చెల్లు...
- వెంటనే అరెస్టు చేసి తగిన బుద్ధి చెప్పాలి
- రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ ముక్కా రూపానంద రెడ్డి



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్: రాష్ట్రానికి మంత్రిగా పనిచేసి భారతదేశంలో అత్యంత శక్తివంతమైన సీఎంగా పేరుపొందిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబుపై కఠినచర్యలు తీసుకొని తగినబుద్ధి చెప్పాలని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ ముక్కా రూపానంద రెడ్డి ఆగ్రహం మిగతా 2లో

## మాజీమంత్రి అంబటి రాంబాబును
# తక్షణమే అరెస్టు చేయాలి
## - టిడిపి నేతలు



రాజంపేట, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలు అసభ్యకరమని టిడిపి నేతలు ధ్వజమెత్తారు. శనివారం రాజంపేట పట్టణం పాత బస్టాండ్ నందు అంబటి వ్యాఖ్యలకు నిరసిస్తూ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశాల మేరకు దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేయడమైనది. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ అంబటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. శాంతిభద్రత లకు విఘాతం కలిగించే పరిస్థితి ఏర్పడిందని, తక్షణమే భేషరతుగా అంబటి రాంబాబు క్షమాపణలు చెప్పాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, సొసైటీ చైర్మన్లు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు, పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో
- ఎమ్మెల్యే మాధవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

కడప రూరల్ మేజర్ న్యూస్: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారు మాధవి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఒకటో తారీకు ఆదివారం కావడంతో ఒకరోజు ముందు శనివారం ఉదయాన్నే పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ పండుగల జరిగింది. నగరంలోని ఆచారి కాలనీ, జర్నలిస్ట్ కాలనీ లలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారు మాధవి లబ్ధిదారుల నివాసాల వద్దకు వెళ్లి ఫంక్షన్ వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు అందించారు. రాజారెడ్డి వీధి, బెరాకా చర్చి సమీపం లో ఫంక్షన్ లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే పెన్షన్లు పెంచి, పేద జీవితాల్లో వెలుగులు నింపారని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు లబ్ధి చేకూర్చి ప్రభుత్వం మిగతా 2లో



సూర్య www.suryaa.com


## విద్యార్థినులు, యువతుల భద్రతే 'శక్తి' లక్ష్యం

### - జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు విద్యార్థుల భద్రతే లక్ష్యంగా,విద్యార్థులలో సామాజిక అంశాలపై అవగాహన కల్పించడమే ధ్యేయంగా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 'శక్తి' బృందాలు శనివారం విస్తృత కార్యక్రమాలను నిర్వహించాయి. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సవాళ్లు,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పాఠశాలలు,కళాశాలల్లో శక్తి టీమ్ సభ్యులు అవగాహన కల్పించారు.బాలలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నిరోధక చట్టం (ఫోక్సో) పట్ల విద్యార్థులకు,ఉపాధ్యాయులకు విపులంగా వివరించారు.చిన్నపిల్లలు తమను తాము ఎలా రక్షించుకోవాలో,అపరిచితుల పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలో గుడ్‌టచ్ అండ్ బ్యాడ్‌టచ్ గురించి ప్రాక్టికల్‌గా వివరించారు. బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ,అటువంటి ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.సైబర్ నేరాలు,సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ఉండే మార్గాలను తెలియజేశారు. గంజాయి,డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండి,ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే నేరాలను అరికట్టడం సాధ్యమవుతుంది.ఎవరైనా వేధింపులకు గురైతే భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలన్నారు.జిల్లాలో మహిళలు, చిన్నారుల రక్షణకు శక్తి బృందాలు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని పేర్కొన్నారు.

## నూర్ బాషా దూదేకుల సంఘము రాష్ట్ర అధ్యక్షులు రసూల్‌ను సన్మానం చేసిన వైసిపి యూత్



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఓతురు రసూల్ ను శనివారం దువ్వూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజవర్గ దూదేకుల సంఘం అధ్యక్షుడు దుర్గం శివ నాగేంద్ర,మైదుకూరు నియోజవర్గ యువజన విభాగం అధ్యక్షులు యేమిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి, మైదుకూరు సోషల్ మీడియా అధ్యక్షుడు సన్నపల్లి దస్తగిరి, దుర్గం కులాయి భాష,చంటి బాష పాల్గొన్నారు.

## ఆరు లక్షలు ఇన్సూరెన్స్ నగదు అందజేత



**గాలివీడు,మేజర్ న్యూస్:** మండలంలోని నూలువీడు పంచాయతీ కేంద్రంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ శాఖ 6 లక్షలు ఇన్సూరెన్స్ నగదును అందజేసినట్లు బ్యాంకు మేనేజర్ రమేష్ బాబు పేర్కొన్నారు. ఆయన కథనం మేరకు వివరాలలోకి వెళితే చీమలచెరువు పల్లె పంచాయతీ కమలా మారికి చెందిన కుమారి గత కొన్ని రోజుల క్రితం మరణించిందని ఆమెకు నామిని అయిన రెడ్డప్పకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద రెండు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ నగదును అందజేయడం జరిగిందని, అలాగే నూలువీడు పంచాయితీ ఆవులు రెడ్డి గారి పల్లెకు చెందిన ఫకీర్ రెడ్డి మరణించడంతో అతని భార్య అయిన రెడ్డమ్మకు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన కింద రెండు లక్షల రూపాయలు, నూలివీడు కస్పాకు చెందిన పఠాన్ దిల్సాద మరణించడంతో ఆమెకు నామిని అయిన ఇమ్రాన్ కు రెండు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ నగదును అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ యోగానంద రెడ్డి, బ్యాంకు సిబ్బంది రాజా సమరసింహ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ చేసిన ఎంపీడీవో



**కలసపాడు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కలసపాడు మండల పరిధిలోని తెల్లపాడు సచివాలయ పరిధిలోని కొండపేట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ పై పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెన్షన్ దారుల పట్ల ఉద్యోగులు నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్త గా పెన్షన్ దారులకు ఓపికతో పెన్షన్ పంపిణీ చేయాల్సిన బాధ్యత మన పై ఉందని సిబ్బందికి తెలియజేశారు. ఎక్కడ నిర్లక్ష్యం అవకతవకలు జరిగాయని తెలిస్తే వారి పై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సిబ్బందికి తెలిపారు. పెన్షన్ దారులకు ఎంపీడీవో మహబూబ్ బీ చేతులు మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ చేశారు.

## టార్గెట్ డెవలప్మెంట్

**(మొదటి పేజీ తరువాయి)**పట్టించుకోకుండా తప్పు చేసిన వారు తలవంచుతారు అనే రీతిలో తనకు ఓటు వేసిన ప్రజల కోసం రైల్వే కోడూరులో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆయన అనుచరులు తెలియజేస్తున్నారు.టీడీపీ రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి తనదైన శైలిలో నిరంతరం అభివృద్ధి పనుల్లో పాల్గొంటు ఆరోపణలు తాత్కాలికమైనవని, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులే శాశ్వతమన్న దృక్పథంతో ఆయన ముందుకెళ్తున్నారని ఆయన వర్గీయులు చెబుతున్నారు. తన అనుచరుడైన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మూలకంగా అపనిందలు మోస్తున్న ఆయన వాటిని ఏ మాత్రం పట్టించుకోలేదు. తప్పయినా, ఒప్పయినా వ్యక్తిగత విషయాలకు మరొకరిపై బురద చల్లడం రాజకీయ కుట్రదారులు మాత్రమే చేస్తారని, వాటిని పట్టించుకోవడం అనవసరమని భావించిన ఆయన తనదైన శైలిలో అభివృద్ధి పనులపైనే దృష్టి సారించారు.

### వివాదాలు కాదు అభివృద్ధి ముఖ్యం

తనకు వివాదాలు ముఖ్యం కాదని, తప్పు చేసిన వారు కచ్చితంగా శిక్ష అనుభవిస్తారని, ప్రస్తుతం రైల్వే కోడూరు నియోజకవర్గంలో జరుగుతున్న వివాదంతో రైల్వే కోడూరు అభివృద్ధిని కొందరు అడ్డుకోవాలని చూస్తే అది వారి తెలివి తక్కువ తనం అవుతుందని, తాను ఎన్నికల సమయంలో రైల్వే కోడూరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను కాబట్టి ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా ఎన్ని ఎత్తుగడలు వేసిన అన్న టార్గెట్ రైల్వే కోడూరు అభివృద్ధి కాబట్టి అదే రీతిలోనే ముందుకు వెళ్తాను అనే విధంగా ముక్కారూపానంద రెడ్డి అనేక అభివృద్ధి పనులను ప్రారంభించారు. అందరూ అరవ శ్రీధర్ వ్యవహారంపై శ్రద్ధ పెడితే మాత్రం రూపానంద రెడ్డి మాత్రం అభివృద్ధి పై దృష్టి సారించారు.రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట గ్రామంలో రూ.70 లక్షల వ్యయంతో చేపట్టనున్న తారు రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో మౌలిక వసతుల కల్పనకు ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. రహదారుల అభివృద్ధి వల్ల గ్రామ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, రవాణా సౌకర్యాలు పెరుగుతాయని



తెలిపారు. రాజకీయ విమర్శలకంటే ప్రజల అవసరాలే తనకు ముఖ్యం అన్న సంకేతాన్ని ఆయన ఈ కార్యక్రమం ద్వారా ఇచ్చారని స్థానిక వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఈ భూమి పూజ కార్యక్రమంలో ఎన్‌డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

### పాచికలు పారలేదా?

రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వ్యక్తిగత వ్యవహారాలను అడ్డం పెట్టుకొని టిడిపి ఇన్చార్జ్‌ను ఇబ్బందులకు గురిచేయాలని ప్రయత్నించిన కొందరి పాచికలు పనిచేసినట్లు కనిపించడం లేదు. ఎందుకంటే ఎమ్మెల్యే వ్యవహారంలో ఇద్దరి మధ్య గుడ్డు చప్పుడుగా జరిగిన వ్యవహారాన్ని మొత్తం కూటమికి చుట్టాలని చూసినా, ఎమ్మెల్యే వ్యవహారంపై విచారణ కమిటీ వేయడం, ఇప్పటికే అన్నివిధాల విచారణ కొనసాగిస్తుండడంతో ఇందులో ఎవరి పాత్ర ఎంత అనేది అతి త్వరలోనే బహిర్గతం కానుంది. అయితే ఎమ్మెల్యే వ్యవహారంతో రైల్వేకోడూరులో రూపానంద రెడ్డికి చెక్ పెట్టొచ్చు అని ఆశపడ్డ కొందరికిమాత్రం ఆయన ప్రతిరోజు నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ప్రజల నుండి వస్తున్న మద్దతు, అభివృద్ధిపై ఆయన చూపిస్తున్న చొరవ కొందరి ఆశలపై నీళ్లు చల్లుతున్నట్లు కనిపిస్తుంది. మొత్తానికి ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన మాట ప్రకారం రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ తన పనితాను చేసుకు వెళ్తున్నారు.

## పేదల సంక్షేమమే పభ్రుత్వ లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**అండగా నిలిచిందని చెప్పారు. ప్రతినెల ఒకటో తేదీ ఆదివారం వస్తే, ముందు రోజే పెన్షన్ లబ్ధిదారులకు అందుతునడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. అనంతరం ప్రజల నుండి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరి కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం

కడప రూరల్ మేజర్ న్యూస్: నగరంలో జరిగిన శోభాయాత్ర లో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన హరి కుటుంబానికి శ్రీ రామ అయోధ్య ఆలయ కమిటీ, స్థానిక నేతలు అండగా నిలిచారు. మృతి చెందిన హరి నివాసానికి శనివారం టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి లు ఆలయ కమిటీ తరఫున ప్రకటించిన రూ, 10 లక్షల ఆర్థిక సాయం ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. రూ, 10 లక్షల లో రూ, ఐదు లక్షలు భవిష్యత్తు అవసరాల కోసం, పిక్చర్ డిపాజిట్ చేయగా మిగిలిన ఐదు లక్షలు నగదు రూపంలో తక్షణ అవసరాల కోసం అందించారు.



ఉపాధి భరోసాగా హరి భార్యకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల చదువు బాధ్యతను స్వీకరించినందుకు మూడు ప్రముఖ పాఠశాలల యాజమాన్యాలు ముందుకు వచ్చాయని, ఉచిత విద్య అందిస్తారని, పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని, ఏ కష్టం వచ్చినా చూసుకుంటామని భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం కార్యక్రమంలో అయోధ్య ఆలయ కమిటీ, విద్యా సంస్థల యాజమాన్యాలు చూపిన మానవత్వాన్ని వారు అభినందించారు.

## నోరు జారితే తీవ్ర పరిణామాలు

**(మొదటి పేజీ తరువాయి)**వ్యక్తం చేశారు. రాజకీయాలలో దిగజారుడు వ్యాఖ్యలు చేయడంలో వైసిపి నాయకులు పీహెచ్డీ పొందారని, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పై నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడిన అంబటి రాంబాబుకు టిడిపి నాయకులు కార్యకర్తలు తగిన గుణపాఠం నేర్పుతారని ఆయన తెలియజేశారు. శనివారం అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలు అసభ్యకరమని ఆయన ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితి ఏర్పడిందని,తక్షణమే భేషరతుగా అంబటి రాంబాబు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నోటికొచ్చినట్లు వాగితే తగిన శాస్తి జరుగుతుందని, అసలు రాజకీయాల్లో ఉన్నవారికి కనీస పరిజ్ఞానం ఉండాలని, అంబటి లాంటివారు మంత్రులుగా పనిచేసిన వారి దిగజారుడు వ్యాఖ్యల తో ప్రజలలో మరింత చులకన అవుతున్నారని, ఇలాంటి వ్యక్తులకు రాజకీయాలలోనే కాకుండా సమాజంలో కూడా తగిన గుణపాఠం నేర్పాలని ఆయన తెలియజేశారు.అంబటి రాంబాబు అనే వ్యక్తి చంద్రబాబు కాలి గోటికి కూడా సరిపోరని, ఇలాంటి నాయకులను ప్రజలే తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**పెనగలూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు నియోజవర్గం పెనగలూరు మండలంలో ముందస్తుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు ఎంజర్ల నారాయణరెడ్డి ఉదయాన్నే మండలంలో పలు పంచాయతీల్లో కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాంప్రసాద్ నాయుడు, తాటిపైన ధన, రామకృష్ణ నాయుడు, కోలా మురళి, శ్రీరాములు, ఈరి విజయభాస్కర్, కత్తి సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు



**కలసపాడు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకం ఏర్పాటుచేసిన సామాజిక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాలా ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ పేద బడుగు బలహీనవర్గాల వారికి టిడిపి నియోకవర్గ నేత మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజక వర్గ ఇంచార్జ్ యువనేత కొణిరెడ్డి రితీష్ కుమార్ రెడ్డిల ఆదేశాల మేరకు కలసపాడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గత ప్రభుత్వం కంటే నా అధికార టిడిపి ప్రభుత్వం ముందంజలో ఉందని కలసపాడు మండల అధ్యక్షుడు గోపవరపు వెంకట్రాంరెడ్డి గ్రామ కమిటీ చైర్మన్ యువ నాయకుడు బుసికే. శ్రావణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్య క్రమం సచివాలయ సిబ్బంది పాల్గొని లబ్ధిదా రులకు అందరికీ అందుబాటు ఉండి వారికి పంపిణీ చేయాల్సిన పెన్షన్ పరిశీలించారు. లబ్దిదారులకు గ్రామ ప్రజలు వృద్ధులు, వికలాంగులు, పెన్షన్ దారు ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు. అక్కివారిపల్లె కలసపాడు గ్రామాలా అన్నివర్గాల వారికి అండగా టిడిపి నేతలు అందుబాటులో ఉండి అర్హులై వారికి ప్రభుత్వ పథకాలను పొందేందుకు కృషి చేస్తామని తేలిపారు,ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సలీం సచివాల సిబ్బంది పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# స్పర్శ లెప్రసీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట టౌన్ ఉస్మాన్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పర్శ కుష్టు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిహెచ్ఎల్ లేపరసీ వార్డు ఫిజియోథెరపిషట్ డి.బి. గురప మాట్లాడుతూ స్పర్శ లేని పొడలు,మచ్చలు,రాగి రంగు,ఎరుపు రంగు, పాలిపోయిన పొడలు లేక మచ్చలు ఉన్నట్లయితే వెంటనే వైద్యుల సూచనలు తీసుకొని చికిత్స యం.ఢి.టి మందులతో పూర్తిగా నయం అవుతుంది అని,అంగవైకలం నివారించుట సులభమని చెప్పారు. ఈ కార్యక్రమం లో హైసూల్ హెడ్మాస్టరు, హైసూల్ సిబ్బంది, ఏయన్ఎం,ఆశ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాలు, ట్రాఫిక్ క్రమశిక్షణపై సూచనలు : ఎస్ఐ చిన్న రెడ్డప్ప



**పుల్లంపేట మేజర్ న్యూస్:** పుల్లంపేట ఎస్బీవీడీ పాఠశాలలో హెడ్మాస్టర్ మురళి పుల్లంపేట ఎస్ఐ. వి చిన్న రెడ్డప్ప ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బందికి సైబర్ నేరాలు, మహిళలు మరియు పిల్లలపై జరుగుతున్న నేరాలు, అలాగే ట్రాఫిక్ క్రమశిక్షణపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికత పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు అనుమానాస్పద లింకులు తెలియని ఫోన్ కాల్స్, ఓటీపీలు, బ్యాంక్ వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం జాగ్రత్తగా పంచుకోవాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా ఎఎవతీఎతీఱవ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళలు మరియు పిల్లల భద్రతపై మాట్లాడుతూ, ఎలాంటి వేధింపులు ఎదురైతే భయపడకుండా తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళల కోసం 181 హెల్ప్‌లైన్, పిల్లల కోసం 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగంపై అవగాహన కల్పించారు. మహిళలు, పిల్లల రక్షణకు చట్టాలు కఠినంగా ఉన్నాయని, నేరాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అదేవిధంగా ట్రాఫిక్ క్రమశిక్షణపై మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.ఈ అవగాహన సమావేశంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.









# పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారున్ని సమస్య సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్.**

**-బద్వేల్ పోలీస్ స్టేషను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**బద్వేల్ మేజర్ న్యూస్:** పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారున్ని సమస్యలను ఫ్రెండ్లీ పోలీసులుగా వ్యవహరించి వారి సమస్య సత్వరమే పరిష్కరించేల విధులు నిర్వహించాలని కడపజిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. శనివారం బద్వేల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్ల తనిఖీలో భాగంగా బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశానని పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసులు యాక్సిడెంట్ కేసులు దొంగతనాలు పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసిన సమస్యలపై రికార్డులను పరిశీలించి ఏవేవి కేసులుపెండింగ్ లో ఉన్నాయో వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అదేవిధంగా బద్వేల్ పట్టణంలోని ట్రాఫిక్ సమస్యపై భూ కబ్జాలపై రౌడీ షీటర్ల పైఅదేవిధంగా ప్రజలను ఇబ్బంది పెట్టే వారినీ ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించరాదని కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన రహదారులు వెంబడి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పర్యవేక్షణ ఏవిధంగా ఉన్నదో తనిఖీ చేశామన్నారు. ప్రస్తుతం పోలీస్‌శాఖలో నూతన వరవడిలో భాగంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ అదేవిధంగా సిసి ప్రొజెక్టర్ గురించి డ్రోన్ కెమెరా ద్వారా నిషేధిత ప్రాంతాలలోఅసంఘటిత కార్యక్రమాలు నిర్వహించే వారిపై డ్రోన్స్ ద్వారా డేగకన్ను వేసి అసంఘటిత కార్యక్రమాలను అడ్డుకట్టు వేస్తామని తెలిపారు. గుర్తించేలా ప్రస్తుతం విదేశీ టూల్స్ కొత్తగా వచ్చాయని వాటి వల్ల ఏవైనా సంఘటనలు జరిగినప్పుడు సత్వరమే పరిష్కరించే దిశగా టెక్నాలజీ వచ్చిందని ఆయన తెలిపారు. పోలీసులుఅదేవిధంగా సిబ్బందికి తగిన సూచనలుఅనంతరం పోలీస్ స్టేషన్లోని విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్లో సిబ్బంది కొరతను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.వివిధ సమస్యల మీద స్టేషన్కు వచ్చే బాధితుల తో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉంటుందిఅని అలా కాకుండా పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల ఎవరైనా పోలీస్ సిబ్బంది ఇబ్బందికలిగిస్తే జిల్లా కార్యాలయంలో నన్ను బాధితులు స్వయంగా కలవచ్చన్నారు. అలాకాని పక్షంలో టోల్ నెంబర్ 112 కాల్ చేసి మీ సమస్యను వివరించవచ్చన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల పరిసరాలను పోలీస్ క్వార్టర్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. బద్వేల్ అర్బన్ సీఐ లింగప్పరూరల్ సీఐ కృష్ణయ్య అర్బన్ ఎస్సైలు తయ్యర్ హుస్సేన్ పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

# బాధ్యత గల ప్రభుత్వం కూటమి ప్రభుత్వం



**లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లి మండలం అప్ప కొండయ్య గారి పల్లి గ్రామం చింతకుంటపల్లి,గంగనపల్లి గ్రామాలలో ఒక్కరోజు ముందుగానే పింఛన్ పంపిణీ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనుముల మదన్ మోహన్ పాల్గొని అర్హులైన పేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే పింఛను పెంచి పేదల జీవితాలలో వెలుగులు నింపారని ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని తెలిపారు. ప్రతి నెల ఒకటో తారీకు తేదీన తెల్లవారక మునుపే లబ్ధిదారుల ఇంటి ముంగిటికే పంపిణీ చేయడంతో పేదల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడ శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని మండలంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే మంత్రి సోదరులతో చర్చించి సమస్యలు పరిష్కరించేం దుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షపినాయక్ , మండల కార్యదర్శి అమీర్ భాష ,మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ, గురుస్వామి వెంకటేశ్వర్లు యాదవ్, బాలి పెద్దరెడ్డయ్య యాదవ్, ఆంజనేయులు, చింతకుంటపల్లి బాబు,బిజెపి కృష్ణయ్య, మహిళా నాయకురాలు లలితమ్మ,ముక్తార్ అహ్మద్, టోస్ డీలర్ అన్వర్ భాష, రిజ్వాన్, అహ్మద్ అలీ, రెడ్డప్ప ఉమామహేశ్వర్ రెడ్డి,గంగన్నపల్లి కిరణ్, సయ్యద్ మసూద్, ఫీల్డ్ అసిస్టెంట్ రమణ,పెండెం రామాంజనేయులు, ఆదిమూలం గంగయ్య, కుర్ర సునీల్,వట్టికాళ్ళ రమణ, సహదేవ,ఎర్రగుడి రాజా, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా డీఎస్పీ సుకుమారి పదవీ విరమణ మహోత్సవం

**- ఆమె సేవలను కొనియాడిన కళ్యాణి డ్యాం ఎస్పీ సుబ్రహ్మణ్యం**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు పట్టణానికి చెందిన విశ్రాంత పీఈటీ మాస్టర్ కనమకుంట డేవిడ్,జయమ్మ కుమార్తె, విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు సోదరి డీఎస్పీ సుకుమారి పదవీ విరమణ మహోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి పిటిసి ప్రిన్సిపాల్ కళ్యాణి డ్యాం ఎస్పీ సుబ్రహ్మణ్యం, ఏసీబీ అడిషనల్ ఎస్పీ విమల కుమారి,అడిషనల్ ఎస్పీ క్రైమ్స్ నాగభూషణం, డిఎస్పి రాజగోపాల్ రెడ్డి,శ్రీనివాస్ మరియు సుకుమారి కుటుంబ సభ్యులు సునంద,రమేష్ తే,షఫీ అమాన్ వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విధి నిర్వహణలో సుకుమారి క్రమశిక్షణతోపాటు, అంకితభా వంతో పనిచేశారని,శాంతిభద్రతల పరిరక్షణలో ఆమె చొరవ ప్రశంసనీయమని కొనియాడారు.ప్రభుత్వ ఉద్యోగాలలో పదవి విరమణ సర్వసాధారణమేనన్నారు.సుకుమారి శేషజీవితం తమ కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం డిఎస్పి సుకుమారి మాట్లాడుతూ ఇంతమంది ప్రముఖుల సమక్షంలో పదవీవిరమణ పొందడం తన జీవితంలో మరిచిపోలేనన్నారు. పోలీస్ వృత్తిలో వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించడం జరిగిందని,విధి నిర్వహణకు తొలి ప్రాధాన్యతనివ్వడం జరిగిందన్నారు.విధి నిర్వహణలో తనకు అన్నివిధాలా అండగా నిలిచిన ఉన్నతాధికారులకు,తోటి సిబ్బందికి,కుటుంబ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.అనంతరం అతిథులు,సిబ్బందికి విందు భోజనం వడ్డించారు.

# ఎన్డీఏ కూటమి నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలి

### వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన వైకాపా నాయకులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంపై అసత్య, విష ప్రచారాలు చేస్తున్న కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ పులివెందుల వైయస్ఆర్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో పులివెందుల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం టెంకాయలు కొట్టి స్వామివారిని ప్రార్థిస్తూ, ప్రజల మనోభావాలను దెబ్బతీసే తప్పుడు ప్రచారాలను ఇకనైనా ఆపాలని వైయస్ఆర్ సీపీ శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదంపై కలియుగ వెంకటేశ్వర స్వామి పైన, ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు నాయుడు నోటికొచ్చినట్లు మాట్లాడటం అత్యంత దురదృష్టకరమన్నారు. ఎలాంటి అవగాహన లేకుండా, కేవలం రాజకీయ లబ్ధి కోసం వైయస్ఆర్ సీపీపై బురద జల్లాలనే ఉద్దేశంతో లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని అబద్ధపు ఆరోపణలు చేయడం హిందూ ధర్మాన్ని అవమానించడమేనని తీవ్రంగా ఖండించారు. రాజకీయాలకోసం దేవుడిని కూడా వాడుకునే స్థాయికి చంద్రబాబు నాయుడు దిగజారిపోయారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, సాంబశివరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైఎస్ఆర్సిపి పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, అంబకపల్లి బాబు, , భయపరెడ్డి, కౌన్సిలర్ భార్గవి నూర్ భాషా సంఘం మాజీ అధ్యక్షుడు ఓతూర్ రసూల్ వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి మరక కృష్ణారెడ్డి కొమ్మది నరసింహారెడ్డి టెంకాయ శ్రీనివాసులు రెడ్డి వైయస్సార్సీపి బీసీ సంఘం అధ్యక్షుడు కార్తీక్ వైయస్సార్సీపీ యువజన విభాగంరవికుమార్‌కడపజిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కనక సోపాల వీర మహేశ్వర్ రెడ్డి కలందర్ వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల బోధనల వల్లే గ్రూప్ 2లో ఉద్యోగంసాధించా..!

### ఉపాధ్యాయుల ఆశీస్సులు తీసుకున్న విద్యార్థి..

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బద్వేల్ఇటీవల విడుదలైన ఆంధ్రప్రదేశ్ గ్రూప్2 సర్వీసెస్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి విజయాన్ని సాధించిన బైరారపు రవీంద్ర తనకు విద్యాబోధ చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను గౌరవపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు పొందాడు. కాలువపల్లె పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించిన ఆయన, అనంతరం ట్రిపుల్ ఐటీ ఆర్‌కే వ్యాలీలో ఉన్నత విద్యను పూర్తిచేశారు. 2016 సంవత్సరం నుండి నిరంతర కృషితో సివిల్ సర్వీసెస్ లక్ష్యంగా పట్టుదలగా ప్రయత్నిస్తూ, నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం లోని ప్రతిష్ఠాత్మకమైన గ్రూప్2 సర్వీసులకు ఎంపిక కావడం ద్వారా తన గ్రామానికే కాకుండా తన పాఠశాలకు, ఉపాధ్యాయులకు గర్వకారణంగా నిలిచారు. పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఆయన తన గురువులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ పాఠశాల రోజుల మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తన విజయానికి పునాది వేసింది గురువుల మార్గదర్శకత్వమేనని, వారు నేర్పిన విలువలే తనను ఈ స్థాయికి తీసుకువచ్చాయని భావోద్వేగంగా తెలిపారు. గతంలో తనకు బోధించి, ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బద్వేల్ నందు సేవలందిస్తున్న బొగ్గుల నరసింహారెడ్డి, సగిలి బాలయ్య, ఆవుల భారతి, పల్లె సారా బ్లెస్సి, శ్రీమతి షేక్ అనీషా బేగం తదితరులను ప్రత్యేకంగా కలిసి




వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బైరారపురవీంద్రనుఅభినందిస్తూ, ఆయన భవిష్యత్తులోమరింత ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవచేయాలనిహృదయపూర్వకంగా ఆకాంక్షించారు. ఆయన విజయం ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి విజయాలు పాఠశాలవిద్యాప్రమాణాలను, గురువుల అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయని సిబ్బంది తెలిపారు.

# ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరిస్తా...ఎవరు అధైర్యపడవద్దు

### నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరిస్తానని ఎవరు కూడా అధైర్య పడవద్దని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే ధ్యేయంగా పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి శనివారం 'ప్రజాదర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజలుతమసమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా భూ వివాదాలు, సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు మరియు స్థానిక మౌలిక సదుపాయాల గురించి వినతి పత్రాలను స్వయంగా తీసుకున్నారు అనంతరం వాటిని పరిశీలించి వివిధ శాఖల అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసి వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ , కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ప్రతి ఒక్కరి సమస్యను సావధానంగా విని పరిష్కరించడమే తమ బాధ్యతని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించి, పారదర్శకమైన పాలన అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజాదర్బార్‌లో స్వీకరించిన అర్జీలను తక్షణమే సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని స్పష్టంచేశారు. పార్టీ కార్యకర్తలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ శక్తిని,జ్ఞాపకశక్తిని తగ్గిస్తుంది : డాక్టర్ సాయిశ్రీనివాస్

### – ఆకట్టుకున్న విద్యార్థిని విద్యార్థుల డ్రగ్స్ అవేర్నెస్ పై రూపకం – బోయినపల్లి గ్రామంలో విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ

**రాజంపేట, మేజర్ న్యూస్:**
డ్రగ్స్ శక్తిని,జ్ఞాపకశక్తిని తగ్గిస్తుందనీ ఈఎన్.టి. వైద్యులు సాయి శ్రీనివాస్ అన్నారు. రాజంపేట మండలం పి.యం.శ్రీ ఎస్.జె.ఎస్. ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు కే.భారతి నిర్వాహకులు పుత్తజనార్ధన్,ప్రశాంత్, సాయినాథ్ ఆధ్వర్యం లో శనివారం డ్రగ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఈ.ఎన్.టి.వైద్యులు సాయి శ్రీనివాస్ మాట్లా డుతూ మాదక ద్రవ్యాలు యువతను చెడు మార్గంలో నడిపించే ప్రమాదకరమైన వ్యసనమని. ఇవి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పూర్తిగా నాశనం చేసి, కుటుంబా లను ఛిన్నాభిన్నం చేస్తా యన్నారు. రూరల్



సి. ఐ.ప్రసాద్ బాబుమాదక ద్రవ్యాల వాడకం ధూమపానం, మద్యపానం కంటే చాలా ప్రమాదకరం. ఇది ఆలోచనా శక్తిని, జ్ఞాపకశక్తిని తగ్గిస్తుందనీ అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు కె.భారతి మాట్లాడుతూ చట్టం–1985 ప్రకారం వీటిని కలిగి ఉండటం, అమ్మడం, వాడటం చట్టవిరుద్ధం మరియు తీవ్రమైన నేరం. డ్రగ్స్ వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, మెదడు దెబ్బతినడం వంటి సమస్యలు వస్తాయ న్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ అవేర్నెస్ పై రూపకం ప్రదర్శించారు. చిత్రలేఖనం,వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతరం బోయినపల్లి గ్రామంలో విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ లీడర్ మస్తాన్ బాబు,ద్వారకా,వెంకట కృష్ణా, విద్యా కమిటీ చైర్మన్ గోపాల రావు,గొట్టి ముక్కల పెంచల రావు, ఉపాధ్యాయులు మొలక ఓబులేసు, రాజయ్య, పారా శ్రీరాములు, ఎస్వీ.రామరాజు, శివ ప్రసాద్ గౌడ్, ఎస్.ప్రభాకర్ రావు,విజయ భాస్కర్, అనిల్,సువర్ణ సుందరి,అమరావతి, మధు వాణి,ప్రణవి,దార్ల శ్రీనివాసులు ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రితీష్ రెడ్డి



**గోపవరం మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం, గోపవరం మండలం,బేతాయపల్లి పంచాయతీ చిన్న పోలుపల్లి గ్రామంలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో శనివారం బద్వేల్ టీడీపీ సమన్వయకర్త రితేష్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి రితేష్ రెడ్డి స్వయంగా పెన్షన్లను అందజేశారు. ఒకరోజు ముందుగానే పెన్షన్లు అందిస్తూ పేద ప్రజల పట్ల తమకున్న చిత్తశుద్ధిని చాటుకున్న ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి జయరాం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి, క్లస్టర్ఇంచార్జ్కొండయ్య,రామ సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, శంకర్ రెడ్డి, లగ్గా రమణయ్య, ఎరుకల రెడ్డి, రామచంద్రారెడ్డి, సుధాకర్ నారాయణ,మల్లికార్జున్,పెంచలయ్య,నరసింహ,రఘురాం రెడ్డి,జయరాం, ఓవయ్య, శ్రీను, నాగయ్య, బాల రంగయ్య, బద్వేల్ మండలం క్లస్టర్ ఇంచార్జ్ బిజివేముల రామచంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ స్టేట్ కార్యదర్శిజగదీశ్వర్‌రెడ్డి, తెలుగుయువతకార్యదర్శి బిజివేముల మహేందర్ రెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పర్శ లెప్రసీ వ్యాధి పై అవగాహన కార్యక్రమం



**రాజంపేట, మేజర్‌న్యూస్;** రాజంపేట టౌన్ ఉస్మాన్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పర్శ కుష్టు వ్యాధి పై విద్యార్థుల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి హెచ్ ఎల్ లేపరసీ వార్డు ఫిజియోథెరపిషట్ డి.బి. గురప మాట్లాడుతూ స్పర్శ లేని పొడలు,మచ్చలు,రాగి రంగు,ఎరుపు రంగు, పాలిపోయిన పొడలు లేక మచ్చలుఉన్నట్లయితే వెంటనే వైద్యులసూచనలుతీసుకొని చికిత్స యం. ఢి.టి మందులతోపూర్తిగానయం అవుతుంది అని,అంగవైకలం నివారించుట సులభమని చెప్పారు. ఈ కార్యక్రమం లో హైసూల్ హెడ్ మాస్టరు, హైసూల్ సిబ్బంది , ఏయన్ ఎం ,ఆశ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకట సుబ్బయ్య

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పెంచికలపాటి వెంకటసుబ్బయ్య నాయుడు తెలిపారు. ఒకటో తారీకు ఆదివారం కావడంతో ఒకరోజు ముందు శనివారం ఉదయాన్నే పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం జరిగింది. శనివారం మండల కేంద్రమైన దువ్వూరులోని టీచర్ కాలనీ నందు వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు టిడిపి నాయకుడు వెంకటసుబ్బయ్య నాయుడు, దువ్వూరు సచివాలయం 1 అగ్రికల్చర్ అసిస్టెంట్ గురు లక్ష్మి పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే పెన్షన్లు పెంచి, పేద జీవితాల్లో వెలుగులు నింపారని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు లబ్ధి చేకూర్చి ప్రభుత్వం అండగా నిలిచిందని చెప్పారు. ప్రతినెల ఒకటో తేదీ ఆదివారం వస్తే, ముందు రోజే పెన్షన్ లబ్ధిదారులకు అందుతునడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.





# ప్రణాళికబద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

– విద్యార్థినులకు ప్రముఖ విద్యావేత్తలు సూచనలు – అట్టహాసంగా బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలో స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి అధ్యక్షతన కళాశాల వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా బీటీ కళాశాల కరస్పాండెంట్ వై.ఎస్ మునిరత్నం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతరం మంచి అలవాట్లు చేసుకుని భవిష్యత్తుకు మంచి బాటలు వేయాలని కోరారు.విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్య ఒక గొప్ప మలుపు అని,ఈ దశలో విద్యార్థులు యువతపెడదారిన పట్టకుండా మంచి ఆరోగ్యంగా అలవాట్లతో ఉన్నత చదువులు వైపు మక్కువ చూపాలని నేటి యువత దేశ భవిష్యత్తు అని సూచించారు.విద్యలో మార్కులు ఒక్కటే ముఖ్యంకాదని,మంచిఅలవాట్లు మంచి ఆలోచనలు చాలా అవసరమని ఒక గొప్ప మేధావి కావడానికి మార్కులు ఒక్కటే కొలమానం కాదని,మన దేశంలో ఎందరో మేధావులు పుట్టారని వారు కూడా అతి సామాన్యమైన కుటుంబంలో జన్మించి మంచి పరిపక్వత సాధించి మంచి మేధావులుగా ఎదిగారని సూచించారు.ఈ మదనపల్లె పట్టణంలో జిడ్డు కృష్ణమూర్తి,డాక్టర్ అనిబిసెంట్,రవీంద్రనాథ్ ఠాగూర్ లాంటి ఎందరో తాత్వికవేత్తలు, మహానుభావులు సంచరించిన ప్రదేశమని ఈ ఊరిలో మీరందరూ జన్మించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నారని తెలియజేశారు.ఈ కళాశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ విద్యార్థి జీవితంలో అనేక మలుపులు ఉంటాయని,కానీ ఇంటర్ విద్య అనేది ప్రతి విద్యార్థి జీవితంలో ఒక టర్నింగ్ పాయింటుగా చెప్పవచ్చని దీని తర్వాత ఎంతోమంది డాక్టర్లుగాను ఇంజనీర్లుగాను మరియు ఉపాధ్యాయులు గాను అనేక వృత్తులలో స్థిరపడతారని వారందరూ దేశానికి,దేశ అభివృద్ధికి తోడ్పడుతారని కోరారు. అనంతరం ముఖ్య అతిథులకి శాలువతో సన్మానం చేశారు.ఈసందర్భంగాకళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంఆఫీసర్‌సేగురెడ్డెప్పరెడ్డి,సీనియర్ అధ్యాపకురాలుశివపార్వతిదేవి,తెలుగు అధ్యా పకులు టి.సాయిశంకర్‌రెడ్డి,పివిరమణ,శ్రీదేవి,మాలతి మొదలగు అధ్యాపకఅధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రధాన లక్ష్యం

టీడిపి ఇంఛార్జీ బిటెక్ రవి – బిటెక్ రవికి అంజన్న స్వామి చిత్రపటం బహుకరణ



**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమం, అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి)అన్నారు. శనివారం బిటెక్ రవిని వేంపల్లెకు చెందిన ఆ పార్టీ నాయకుడు పసుపులేటి బాబు సాదరాభిమానంగా కలిశారు. అనంతరం ఆంజనేయ స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిపై ప్రజల్లోకి విస్తృతమైన రీతిలో తీసుకెళ్లాని ఆదేశించారు. అలాగే పార్టీకి సంబంధించిన కార్యక్రమాల్లో మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు ఐక్యతతో పని చేయాలని సూచించారు. నవ్యాంధ్రను స్వర్ణాంధ్ర చేసేందుకు ఏపి సిఎం చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో నెలకొని ఉన్న వివిధ సమస్యల పరిష్కారమే తన ప్రధాన కర్తవ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గోసల మురళి, కావేటి శ్రీను, గణేష్, కార్తీక్, అరుణ్, బాలు, చరణ్, ఆంజనేయులు, నాగమల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# తెల్లవారకముందే లబ్ధిదారుల ఇంటికే ఎన్టీఆర్ భరోసా పెన్షన్

ప్రభుత్వ ఆదేశాలతో పేదల గడప దాటని పెన్షన్



**వల్లూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుఆదేశాల మేరకు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందాలనే లక్ష్యంతో ఒకటో తారీకు ముందు రోజే, అధికారులు తెల్లవారకముందే ఇంటింటికీ వెళ్లి పెన్షన్‌అందజేస్తున్నారు, ఈ కార్యక్రమాన్ని వల్లూరు మండలంలో పర్యవేక్షిస్తూ, ఎక్కడా అర్హులు మిస్ కాకుండా వీధివీధినా తిరుగుతూ పరిశీలన చేసిన వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి పెన్షన్ పంపిణీ సజావుగా జరిగేలా దగ్గరుండి చర్యలు తీసుకున్నారు,కూటమిప్రభుత్వంలోముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ తీసుకున్న నిర్ణయాల ఫలితంగానే తెల్లవారకముందే లబ్ధిదారుల ఇంటికే పెన్షన్ అందించే కార్యక్రమం అమలవుతోందని నాగేశ్వర్ రెడ్డి తెలిపారు, ముఖ్యమంత్రి ఆలోచన ఎంతో ప్రశంసనీయమని, ఇది పేదల జీవితాల్లో భరోసా నింపే పథకమని ఆయన పేర్కొన్నారు, కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాలమేరకు, అలాగే రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి మార్గనిర్దేశంతో వల్లూరు మండలం పరిధిలోని ప్రతి పెన్షన్ లబ్ధిదారుడికి సమయానికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు, ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ప్రజలకు మరింత దగ్గరగా పాలన సాగిస్తోందని కొనియాడారు, పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని అన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిట్టిబాబు, సురేష్, సుమన్, అబ్దుల్ రసూల్, వెంకటసుబ్బయ్య, మాధవరెడ్డి, సి. వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు..

# క్యాట్ లెవెల్–2లో శ్రీ చైతన్య విద్యార్థుల విజయకేతనం



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్ :** స్థానిక రాజేశ్వరి కాలనీలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఐకాన్ మరియు సి–బ్యాచ్ విద్యార్థులు క్యాట్ ఒలంపియాడ్ పరీక్షలో ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా ఏ.జి.యం నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో క్యాట్ లెవెల్–2లో 161 మంది విద్యార్థులు విజయం సాధించారని, అందులో 29 మంది 29 వేల రూపాయల నగదు బహుమతి,78 మంది పథకాలు, 54 మంది ప్రసంశ పత్రాలు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ మురళీధర్ రావు , ప్రిన్సిపల్ వినోద్ , కీర్తన, డీన్ పవన్ , ఇంచార్జ్ జనార్దన్, జయరాజు ఉపాధ్యాయ బృందం పాల్గొని ఇంతటి విజయానికి కారణమైన తల్లిదండ్రులను ,విద్యార్థులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# యూనివర్సిటీ,అల్యూమినిల మధ్య బలమైన అనుబంధం అవసరం

మిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ స్పష్టం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల (మదనపల్లి ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం వారు శనివారం మిట్స్ అల్యూమిని రిలేషన్స్ వారి ఆధ్వర్యంలో అల్యూమిని మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ నందు చదువుకున్న పూర్వవిద్యార్థులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధిలో మరియు ప్రస్తుత విద్యార్థుల భవిష్యత్ రూపకల్పనలో అల్యూమిని విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. పరిశ్రమల్లో స్థిరపడిన అల్యూమిని విద్యార్థులు తమ అనుభవాలు,నైపుణ్యాలు,కెరీర్ మార్గదర్శకత్వాన్ని ప్రస్తుత విద్యార్థులతో పంచుకోవడం ద్వారా వారికి సరైన దిశానిర్దేశం లభిస్తుందన్నారు.అలాగే ఇంటర్న్‌షిప్స్,ప్లేస్‌మెంట్స్,స్టార్టప్ అవకాశాలు,పరిశోధన కార్యకలాపాల్లో తమ సహకారం సంస్థకు మరింత బలాన్నిస్తుందని పేర్కొన్నారు.అల్యూమిని మరియు యూనివర్సిటీ మధ్య బలమైన అనుబంధం కొనసాగితే విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని, సమాజానికి ఉపయోగపడే నాణ్యమైన ఇంజినీర్లను తయారు చేయడం సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అల్యూమిని విద్యార్థిని లీలశ్రీ మాట్లాడుతూ తమ ఉద్యోగ జీవితానికి బలమైన పునాదిని అందించిన మిట్స్ యూనివర్సిటీ మరియు అనుభవజ్ఞులైన అధ్యాపకుల నాణ్యమైన బోధన, ఆధునిక ల్యాబ్ సౌకర్యాలు తమను పరిశ్రమ అవసరాలకు తగిన విధంగా తీర్చిదిద్దాయ న్నారు. ప్రస్తుత విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకునినిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలని సూచించారు.భవిష్యత్తులో కూడా సంస్థ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు.కార్యక్రమంలోవిభాగాధిపతి డాక్టర్ ఎం. శ్రీదేవి,అల్యూమినిరిలేషన్స్‌ఆఫీసర్‌డాక్టర్ జి.నాగ శ్వేత,కో–ఆర్డినేటర్‌వి.గీత విద్యార్థులు పాల్గొన్నారు.

# వన్ స్టాప్ సెంటర్‌లో ఆకస్మిక తనిఖీ

మహిళల భద్రత, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** వై.ఎస్.ఆర్ కడప జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి సాధికారత అధికారిణి శ్రీమతి పి. రమాదేవి, మిషన్ శక్తి కోఆర్డినేటర్ ఎన్. శోభారాణితో కలిసి కొత్త రిమ్స్ పరిధిలోని వన్ స్టాప్ సెంటర్‌ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న మహిళలతో నేరుగా మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితులు, వసతి సౌకర్యాలు, అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. మహిళలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారి సమస్యలకు అనుగుణంగా కౌన్సిలింగ్‌తో పాటు న్యాయ సహాయం అందించాలని వన్ స్టాప్ సెంటర్ సిబ్బందికి సూచనలు చేశారు.అలాగే మహిళల భద్రత, సంక్షేమానికి సంబంధించిన సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో లీగల్ కౌన్సిలర్ పర్వీన్ నాజ్, అడ్మినిస్ట్రేటర్ అశ్వని, మానసిక కౌన్సిలర్ మానసతో పాటు వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు



# బడ్జెట్ లో ఏపికీ న్యాయం జరిగేనా

– డా.ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ లో ఈసారినైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి న్యాయం జరిగేనా? అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ డా.ఎన్.తులసిరెడ్డి ప్రశ్నించారు. రాష్ట్ర విభజన సందర్భంగా అన్ని విధాల అభివృద్ధి చెందిన హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రానికి పోయింది కాబట్టి ఆ మేరకు నవ్యాంధ్రకు న్యాయం చేసేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ మూడు వరాలు ప్రకటించారని తెలిపారు. ఐదేళ్ల పాటు ప్రత్యేకహోదా అమలు, రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు తదితర వాటి అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. అయితే దురదృష్టవశాత్తు ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం వీటిని అమలు చేయకుండా నీరుగార్చిందని మండిపడ్డారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చి 11 ఏళ్లు పైబడిన ఆ మూడు వరాల అమలు అతిగతి లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉండింటే నవ్యాంధ్ర స్వర్ణాంధ్ర అయి ఉండేదన్నారు. ఇప్పటికైనా ఈ బడ్జెట్ లో విభజన హామీల అమలుతో పాటు అపరిష్కృతమైన వివిధ అంశాలు, సమస్యలను పరిష్కరించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రం ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వీటి అమలుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# యువతకు ఆదర్శం సురేష్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** గ్రూప్ 2 పరీక్షా ఫలితాలలో విజయం సాధించి ఏఎస్ఓగా ఎన్నికైన మోతుకూరు సురేష్ కుమార్ ను శనివారం స్థానిక శ్రీరాముల పేట వీధిలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో సంస్కృతి సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, ఎన్ టి ఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డిలు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ వైకల్యాన్ని సైతం అధిగమించి గొప్ప సంకల్పంతో రాష్ట్రస్థాయి పోటీ పరీక్షల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం గొప్ప విజయం గా అభివర్ణించారు. సురేష్ విజయం యువతకు ఎంతో ఆదర్శం అన్నారు. డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైకల్యం ద్వారా ఎదురైన క్లిష్టమైన పరిస్థితులను అధిగమించి గ్రూప్ 2 స్థాయి ఉద్యోగాన్ని సాధించడంతో సంకల్పం ముందర వైకల్యం అడ్డు రాదని సురేష్ నిరూపించారన్నారు. సురేష్ జీవితాన్ని ఒక గొప్ప ప్రేరణ కలిగించే విజయ గాథగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటేరు భాస్కర్ రెడ్డి , ప్రసాద్ గండికోట షేక్షవల్లి, ప్రతాప్ స్వామి తదితరులు పాల్గొన్నారు

# పండుగగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



**నందలూరు మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీలి కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశం మేరకు ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ. నందలూరు మండలం లోని సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ నాయకులు వక్ఫ్ బోర్డు జిల్లా కార్యదర్శి అమీర్, టీడీపీ నాయకురాలు మాజీ ఎంపీటీసీ లక్ష్మి దేవి, నందలూరు పంచాయతీ సర్పంచ్ మొదపోతుల రాము, రాజంపేట ఎ ఎం సి మాజీ చైర్మన్ ఏద్దల విజయ్ సాగర్, ,తెలుగు యువత పార్లమెంట్ ఉపాధ్యక్షులు సుదర్శన్ , జనసేన కడప జిల్లా కార్యదర్శి కార్యక్రమాల విభాగము గురివిగారి వాసు, బీజేపీ మండల ఉపాధ్యక్షులు నాగేంద్ర, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ తాటి సుబ్బరాయుడు, సివి సుబ్బయ్య బీజేపీ మండల ఉపాధ్యక్షులు, రాజబోయిన మహేష్ మండల బిజెపి జనరల్ సెక్రటరీ, బిజెపి యువ నాయకులు వీరబల్లి జయకుమార్ రెడ్డి, రాచూరి మురళి, జనసేన సీనియర్ నాయకులు రుద్ర లక్ష్మీకర్ రాజు, జనసేన యువ నాయకులు మనీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సార్ఐటీ విద్యార్థిని ప్రతిభ

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** ఈ నెల 28 నుండి 30 వరకు తిరుపతి, ఎస్.వి.గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో జరిగిన 28వ స్టేట్ లెవెల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో ఎస్సార్ఐటీ డిప్లొమా సెకండ్ ఇయర్ సి.ఎం.ఈ విద్యార్థిని ఎన్.శశికళ ట్రిపుల్ జంప్‌లో సెకండ్ ప్లేస్ దక్కించు కొనిసిల్వర్ మెడల్ సర్టిఫికెట్ సాధించిందని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవితెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి,కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వెంకటేశ్వర్‌రెడ్డి,హెచ్ఓడిలు,పీడీలు,అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు.



# 20వ వార్డులో పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ

– హాజరైన టిడిపి జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు – జిల్లా అధ్యక్షుడికి స్వాగతం పలికిన పచ్చిపాల తులసి,రామకృష్ణ

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 1వ తేది ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయటం జరిగిందని అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. శనివారం మదనపల్లె పట్టణం 20వ వార్డులో కౌన్సిలర్ పచ్చిపాల తులసి,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ,రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్,టిడిపి మదనపల్లి పట్టణ అధ్యక్షులు నాదెళ్ల అరుణ్ తేజ,రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ బాబులు జిల్లా టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు,టిడిపి యువ నాయకులు జునైద్ అక్బరీకి ఘనంగా స్వాగతం పలికి శాలువ,పుష్పగుచ్చంతో సన్మానించారు.అనంతరం వార్డులో లబ్ధిదారులకు 20వ వార్డులోఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రసాద్ బాబు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో లక్షలాది మందికి కోట్ల రూపాయల్లో పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు.ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీతో వృద్ధులు,వికలాంగులు,వితంతువులకు,ఒంటరి మహిళలకు గుర్తింపు గౌరవంతోపాటు ధైర్యంగా జీవించడానికి ప్రభుత్వం అండగా నిలబడిందన్నారు.అనంతరం కౌన్సిలర్ పచ్చిపాల తులసి, కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణలు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పండుగ వాతావరణంలో పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ మొత్తంలో పెన్షన్ మొత్తం అందిస్తున్న ఘనత ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు.కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. పఠాన్ ఖాదర్ ఖాన్ అరుణ్ తేజలు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరితారకరామారావుఆశయాలు స్ఫూర్తితో నేముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వృద్ధులకు వికలాంగులకు మహిళలకు అండగా ఉండి పెన్షన్లుపంపిణీతో పేదల జీవితాలకు ఆర్థిక భరోసా ఇవ్వడం జరుగుతోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 2029లో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే అందరి లక్ష్యం కావాలి

– వైఎస్సార్సీపీ ముఖ్య నాయకుల దిశానిర్దేశం – 3వ వార్డులో రచ్చబండ కార్యక్రమం దిగ్విజయం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** 2029లో వైఎస్సార్సీపీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేయాలని ఆ పార్టీ ప్రముఖ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం 3వ వార్డులో వార్డు ఇంచార్జులు నరసింహులు నాయుడు,నూరుల్లాల ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ షమీమ్ అస్లాం,మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా రెడ్డి,వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి,6వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి ప్రసాద్ బాబు,నాగిరెడ్డి,పురం సహదేవ,కొత్తపల్లె మహేష్ బాబు,చెన్నకృష్ణ శారదా రెడ్డి,వినుతా భాయి తదితరులు హాజరయ్యారు. ముందుగా వారికి నరసింహులు నాయుడు, నూరుల్లాలు శాలువాలతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్య



మంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు సంక్షేమ పథకాలతో నిరుపేదల జీవితాలలో వెలుగులు నింపారని కొనియాడారు.వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ పథకాలను అందజేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలకు తెరతీసిందన్నారు.పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికే నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జగన్ 2.0లో కార్యకర్తల సంక్షేమానికి పెద్దపేట వేస్తామని తెలిపారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు.అదేవిధంగా మూడో వార్డులోఏవైనా పనుల అసంపూర్తిగా ఉంటే వాటిని పూర్తి చేస్తామని చైర్పర్సన్ మనూజా రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సామాజిక పెన్షన్( ఎన్టీఆర్ భరోసా పెన్షన్) పంపిణీ కార్యక్రమం నిర్వహించిన మల్లెల లింగారెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపవరం పంచాయతీ, యానాది కాలనీలో శనివారం ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పించన్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు,కార్మికులు, వితంతువులు, వ్యాధిగ్రస్తులకు తదితర బలహీన వర్గాల వారికి గౌరవంగా ఆర్థిక భద్రత కల్పించే విధంగా మన కూటమి ప్రభుత్వం ప్రతినెల అర్హులైన పెన్షన్ దారులందరికీ 4000/-, 6000/-, 10000/-రూపాయలు ఇచ్చి గౌరవిస్తుందని, అందులో భాగంగా లబ్ధిదారుల



సంతోషాల కొరకై ఒకరోజు ముందే అంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిన కార్యక్రమం చేపట్టడం హర్షనీయమని వివరించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 63.12 లక్షల పింఛన్దారులకు ప్రతి నెల ఒకటో తేదీన రూ. 2743.99 కోట్లు కూటమిప్రభుత్వంవెచ్చిస్తుందని,కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ బలహీన వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు ఆవుల రాజేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అల్లాబకాష్, మాజీ ఎంపీటీసీ రమణ, కంభం రామాంజనేయ రెడ్డి, కదిరి రామక్రిష్ణ రెడ్డి, అంకన్న, ఆర్ఎంపి శివ, దేశిరెడ్డి గురివిరెడ్డి, వెంకటేష్ యాదవ్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవ్వతాతలు, పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

– మాజీ ఎమ్మెల్యే విజయమ్మ – ఎల్ఎఫ్సి డ్యాం చైర్మన్ రమణారెడ్డి

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** అవ్వ తాతలకు నిరుపేదలకు ఆదరణ అయినటువంటి పింఛన్ అందగా తీవ్ర ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు వారి ముఖాలలో చిరునవ్వు చూడడమే కూటమి ప్రభుత్వం టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఎల్ ఎస్ పిడ్యామ్ చైర్మన్ ఈగ రమణారెడ్డిసంయుక్తంగా తెలిపారు. ఒకటవ తేదీ సెలవు దినం కావడంతో పింఛన్ పై ఆధారపడి జీవిస్తున్న నిరుపేదలు ఇబ్బందులు గురికాకుండా ఉండాలని మంచి సహృదయంతోముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఫిబ్రవరి నెలకు సంబంధించిన పెన్షన్లను ప్రభుత్వం ఒకరోజు ముందుగానే నేడు (జనవరి 31) రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తోంది. ఇందులో భాగంగా, బద్వేల్ మున్సిపాలిటీ29వ వార్డు కుమ్మరి కొట్టాలు పరిధిలో వృద్ధులకు నిరుపేదలకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీమతి విజయమ్మ అందరిని ఆప్యాయంగా పలకరించి మీకు మీ పరిసర ప్రాంతాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మీకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి నేరుగా తెలిపిన యెడల వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తా



న్నారు. ఈ కార్యక్రమంలో పాటు ఎల్ఎస్పీ చైర్మన్ ఈగ రమణారెడ్డి పాల్గొని వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను అందజేశారు.పంపిణీ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నరసింహనాయుడు శివయ్య స్వామి ఉట్ల సుబ్బరామయ్య టిడిపి కార్యకర్తలు వార్డు మెంబర్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థుల మనసును హత్తుకున్న బీరం విద్యాసంస్థల ఫేర్వెల్ డే వేడుకలు




**ఖాజీపేట మేజర్‌న్యూస్** : వీడ్కోలు అంటే ముగింపు కాదుడ కొత్త ప్రయాణానికి ఆరంభం అనే భావనకు ప్రతీకగా బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల్లో నిన్న నిర్వహించిన ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో 9వ, 10వ తరగతులు, ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఫేర్వెల్ డే వేడుకలకు గ్రూప్1 అధికారి బీరం శ్రీకాంత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి, బీజేపీ నాయకులు ఉట్టి శ్రీనివాసులు, రామకృష్ణ, బొమ్మన విజయ్, కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాను ప్రకాష్, ఖాజీపేట సీఐ వంశీధర్, చెన్నూరు ఎస్సై శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డి, చైర్‌పర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేంచందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వేడుకలో పాల్గొన్నారు. అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించడంతో ఫేర్వెల్ డే వేడుకలు అధికారికంగా ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా బీరం విద్యాసంస్థల అధినేత మరియు కడప జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు బీరం సుబ్బారెడ్డి, చైర్‌పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ, గతపదేళ్లలో ఈ విద్యాసంస్థల నుంచి అనేక మంది విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీట్లు సాధించి రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల్లోనూ ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. బీరం విద్యాసంస్థల ఫౌండర్ బీరం శ్రీధర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రతి విద్యార్థి ఉన్నత హోదాలకు చేరుకుని భవిష్యత్తులో ఈ పాఠశాలకే అతిథులుగా రావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆశీర్వదించారు. ముఖ్య అతిథి శశిభూషణ్ రెడ్డి ఇతర బీజేపీ నాయకులు మాట్లాడుతూ, రాయలసీమ ప్రాంతంలో బీరం విద్యాసంస్థలు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నాయని ప్రశంసించారు. కార్పొరేట్ స్థాయికి దీటుగా విద్యను అందిస్తూ తల్లిదండ్రుల ప్రేమను కూడా విద్యార్థులకు పంచుతున్నారని తెలిపారు. చదువుతో పాటు మానవీయ విలువలకు ఇక్కడ ప్రాధాన్యం ఇస్తారని అన్నారు. ఖాజీపేట సీఐ వంశీధర్ మాట్లాడుతూ, బీరం విద్యాసంస్థల్లో ఓటమి అనే పదమే లేదని, విద్యార్థులకు పాఠశాల అనంతరం సమాజంలో ఎలా ఉండాలో కూడా అవగాహన కల్పిస్తారని తెలిపారు. విద్యార్థులు సెల్ ఫోన్‌కుదూరంగాఉండితమ భవిష్యత్తు కోసంతామే చదవాలని, ఉపాధ్యాయులను గౌరవిం చాలని సూచించారు. చెన్నూరు ఎస్సై శ్రీనివాసులు రెడ్డి



మాట్లాడుతూ, జీవితంలోవిజయవంతం కావాలంటే ఇప్పుడే కష్టపడి చదవాలని, అప్పుడే తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు వస్తుందని అన్నారు. కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాను ప్రకాష్ మాట్లాడుతూ, బీరం పాఠశాల కేవలం చదువుకేపరిమితంకాకుండా విద్యార్థులు జీవితంలో ఎలా ఎదగాలో, ఎలా జీవించాలో నేర్పుతుందని పేర్కొన్నారు. గ్రూప్1 అధికారి బీరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఫేర్వెల్ కార్యక్రమంలో ఇంతమంది విద్యార్థులు పాల్గొనడం గర్వకారణమన్నారు. 2015లో 200 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ సంస్థ నేడు 2500 మంది విద్యార్థులు, 450 మంది ఉపాధ్యాయులతో విజయవంతంగా కొనసాగుతోందనితెలిపారు. ఇదికేవలం ఆరంభమేనని, రాబోయే రోజుల్లో బీరం విద్యాసంస్థల విద్యార్థులుదేశంగర్వించదగ్గపౌరులుగా ఎదుగుతారని అన్నారు. భవిష్యత్తులో బీరం అనేది ఒక పేరు కాదుడఒక బ్రాండ్‌గానిలుస్తుందనిస్పష్టం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు, నృత్యాలు ఆకట్టుకోవడంతో బీరం విద్యాసంస్థల ఆవరణమొత్తంఆనందోత్సాహాలతో కళకళలాడింది.

## దొంగతనం కేసులో నిందితుడు అరెస్టు

– వివరాలు వెల్లడించిన సిఐ టి.నరసింహులు




**వేంపల్లె మేజర్‌న్యూస్:** దొంగతనం కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు వేంపల్లె సీఐ టి.నరసింహులు వివరాలు వెల్లడించారు. శనివారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో పట్టణ శివారులోని ఎన్టీఆర్ కూడలి వద్ద నిందితుడు చిక్కొహరి(39) ని పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అనంతరం పులివెందుల కోర్టు ద్వారా రిమాండ్ కు తరలించారు. నిందితుడు చిక్కొహరి స్థానిక రాజారెడ్డి నగర్ కి చెందినవారని, వృత్తి రీత్యా డ్రైవర్ పనిచేస్తున్నట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే గత రెండు రోజుల క్రితం మండలంలోని కుమ్మరాంపల్లి గ్రామంలో మల్లికార్జున ఇంటి తాళాలను పగలగొట్టి నిందితుడు చిక్కొహరి ఇంట్లో ప్రవేశించి బీరువాలోని బంగారు ఆభరణాలు దొంగలించినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడి వద్ద నుంచి ఓ బంగారు చైను, రెండు ఉంగరాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలో కూడా వేముల పోలిసు స్టేషన్ పరిధిలోని చాగలేరు గ్రామానికి సమీపంలో ఉన్న వినాయకుడి గుడిలో దొంగతనం చేసిన కేసులో ముద్దాయిగా ఉన్నట్లు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రంగరావు, తిరుపాల్ నాయక్, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు గ్రహీత గంగావతికి ఘన సత్కారం



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని దుంపలగట్టు అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న జంపన గంగావతి జాతీయ స్థాయి అవార్డుతో సత్కరింపబడ్డారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు గాను ఈ నెల 26న ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఆమెకు అవార్డును అందజేశారు. ఈ అవార్డు సాధించిన నేపథ్యంలో శనివారం మైదుకూరులోని ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ శ్రీదేవి ఆధ్వర్యంలో గంగావతినిసిబ్బందిఘనంగాసత్కరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం, ఆరోగ్య సేవలు సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమపథకాలనుఅర్హులకుచేరవేయడంలోగంగావతికీలక పాత్ర పోషించారని అధికారులు తెలిపారు. జాతీయ స్థాయిలో లభించిన ఈ గుర్తింపు అంగన్వాడీ వ్యవస్థకు గర్వకారణమని పేర్కొంటూ సిబ్బంది ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

## రైతు సదస్సు, ఉద్యాన ప్రదర్శనలో ఆర్‌హెచ్‌డబ్ల్యూఇపి విద్యార్థులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్** :
రైల్వే కోడూరు అనంత రాజు పేట డాక్టర్ వైఎస్ ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం, ఉద్యాన పరిశోధన స్థానం, అనంతరాజుపేట కు కేటాయించిన శ్రీకృష్ణదేవరాయ ఉద్యాన కళాశాల, అనంతపురం, ఆర్ హెచ్ డబ్ల్యూ ఇ పి విద్యార్థులు స్థానిక మండలం, ఓబనపల్లి గ్రామం నందు రైతు సదస్సు ఉద్యానప్రదర్శననిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్యాన పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త అధిపతి, డాక్టర్.కె ఎం యువరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ రైతు సోదరులందరూ పంట వేసుకునే ముందు పచ్చిరొటపైర్లను సాగు చేయడం వలన నేల సారాన్ని పెంపొందించుకొని అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు. అలాగే సూచించిన మేరకే ఎరువులు పురుగుమందులను వినియోగించాలని సూచించారు. బొప్పాయి పంటలో ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు, నీటి ఎద్దడి గురైనప్పుడు పూత ఎక్కువ రాలడం పిందె సరిగ్గా కట్టకపోవడం జరుగుతుందని, దాన్ని అనుసరించి పంటకి నీటి మోతాదుని పెంచి పంట నీటి ఎద్దడికి గురికాకుండా చూడాలని వివరించారు. డాక్టర్. సందీప్ నాయక్, శాస్త్రవేత్త తెగుళ్ళ విభాగం వారు మాట్లాడుతూ బొప్పాయిలో, అరటి, మామిడిపంటల్లోప్రస్తుతం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు , చీడపీడల సస్యరక్షణ గురించి వివరించారు. డాక్టర్ బసవరాజ్, కృష్ణదేవరాయ కళాశాల, అనంతపురం వారు మాట్లాడుతూ రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం వలన ఖర్చులు తగ్గించుకొని లాభాలు పొందవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, రైతులు అందరూ కలిసి విద్యార్థులు ఏర్పాటు చేసిన ఉద్యాన ప్రదర్శనను చూసారు. ఈ కార్యక్రమంలో నర్సి రెడ్డి అగ్రనమిస్ట్ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు, రైతులు, విద్యార్థులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపవరం గ్రామ పంచాయతీ పరిధిలోని పొట్టిపాడు రోడ్డు ఒలివియా స్కూల్ వద్ద శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు 1 వ తేదీ ఆదివారం కావడంతో లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా శనివారమే కూటమి ప్రభుత్వం పించన్లు అందజేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలోస్థానిక నాయకులు మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, బచ్చల ప్రతాప్, ఆవుల రాజేశ్వర్ రెడ్డి, లపొట్టు లక్ష్మిరెడ్డి, ధనియాల ఈశ్వర్ రెడ్డి, పల్లె గురివి రెడ్డి,



మల్లెల భాస్కర్, దేసిరెడ్డి గురివి రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, నాగేంద్ర, కుళాయి రెడ్డి, భాష, సుబ్రమణ్యం, దోడియంసుబ్బారెడ్డి, మాజీఎంపీటీసీరమణ, గోపవరంరమణ, శంకర్, అల్తాఫ్, సుధాకర్, గోపవరం సుబ్బారావు, స్టోర్‌భాస్కర్, సుదర్శన్, సుబ్బా, సునీల్, ఇనయతులా, కాలే, ఇందిరానగర్ నరసింహ, ఓబులేసు, రాష్ట్రషేక్‌వెల్ఫేర్‌అండ్‌డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ పేట చంద్రశేఖర్, కడప జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వై.యస్ జబీబుల్లా, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్ కుమార్, టీడీపీపట్టణఅధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, బీజేపీ కడప జిల్లా జనరల్ సెక్రటరీ కోనేటి ప్రదీప్ రెడ్డి, జనసేనసుంకరమురళీ, ప్రసాద్, టీడీపీ రాజుపాలెంమండలం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బయ్యపురెడ్డి నరసింహ రెడ్డి, కట్టమీది రామకృష్ణారెడ్డి, నాగేష్, గురప్ప, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్;** ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరు పంచాయతీలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో పాల్గొన్న ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసిం హారెడ్డి ,పెన్నపేరూరులో పింఛన్ల కార్యక్రమం గురించి అధ్యక్షులు మాట్లా డుతూ ఒక్కరోజు ముందే పేదలకి ఇచ్చే పింఛన్ల కార్యక్రమం ఎంతో అమోఘం అని, పేదల అవసరాలు తీర్చుకునేందుకు వీలుగా మా ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అందించే ఈ కార్యక్రమం ఎన్నడూ జరగలేదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ నరసయ్య, సీనియర్ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, యూనిట్ ఇంచార్జి చంద్రపాల్, రామయ్య లక్షుమయ్య, సంటెయ్య వెంకటసుబ్బయ్య, అయ్యావారయ్య, రాజన్న, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు బద్రత నియమాలు తప్పనిసరి పాటించాలి

– ఎస్సై తిరుపాల్ నాయక్ – ప్రమాదాల నివారణకు అవగాహన

**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ రోడ్డు బద్రతా నియమాలు తప్పనిసరి పాటించాలని వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్ అన్నారు. శనివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్డు బద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రయాణాల్లో బద్రతా నియమాలు పాటించడం వల్ల ప్రమాదాలకు గురికాకుండా ఉండవచ్చని తెలిపారు. అలాగే వాహనదారులు హెల్మెట్లు తప్పనిసరిగా వాడాలని, సంబంధిత వాహన రికార్డు, లైసెన్స్ కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు.



నియమాలు పాటించకుంటే జరిమానాతో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పిల్లల నృత్య ప్రదర్శనలు...

భారతీయ విధ్యానికేతన్ హై స్కూల్‌లో ఘనంగా జరిగిన పిల్లల నృత్య ప్రదర్శనలు




**రాజంపేట మేజర్‌న్యూస్:** భారతీయ విధ్యానికేతన్ హై స్కూల్ లో శనివారం పిల్లల సాంస్కృతిక నృత్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ మరియు భారతీయ విధ్యానికేతన్ హై స్కూల్ ఛైర్మన్ కొండూరు శరత్ కుమార్ రాజు విచ్చే శారు. పిల్లలు వివిధ పాటలకు నృత్యం చేసి విధ్యార్థులనందరిని ఉత్తేజపరిచారు. కనీ విని ఎరుగని రీతిగా పాఠశాల బృంధం ఈ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా విధ్యార్థుల సంతోషం కోసం కుందేలు మరియు గొర్రిల్లా వేశధారణతో విధ్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో లో శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ మరియు భారతీయ విధ్యానికేతన్ హై స్కూల్ మానేజింగ్ డైరెక్టర్ కొండూరు భారత్ కుమార్ రాజు మాటలాడుతూ విధ్యార్థులకు చదువు తో పాటు ఆటపాటలలో కూడా ముందంజలో ఉండాలని విధ్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విధ్యార్థులు , వారి తల్లి దండ్రులు మరియు అధ్యాపక బృంధం పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు..

మండల కన్వీనర్ పాలగిరి సిద్ధప్ప..

**ములకలచెరువు, మేజర్ న్యూస్** : ములకలచెరువు మండలంలో ఫిబ్రవరి నెల పింఛన్లను ఒక రోజు ముందుగానే ఫిబ్రవరి 1 ఆదివారం కావడంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జనవరి 31 శనివారం రోజున మండలంలోని పింఛన్దారులకు పింఛన్లు మండల పార్టీ కన్వీనర్ పాలగిరి సిద్ధ ఎంపీడీవో హరి నారాయణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ములకలచెరువు మండలశీలోని అన్ని గ్రామాల సచివాలయ సిబ్బందితో కలిసి కూటమి నాయకులు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలగిరి సిద్ధ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నకృష్ణ, సోముశేఖర్, అగ్రహారం జహీర్, మధు, ఉమాశంకర్,సోము శేఖర్ చాను, చెన్నకేశవులు, కిరణ్, చోటు, అర్షద్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## కళాశాలకు పూర్వ విద్యార్థులు విరాళం..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ ఆంగ్ల అధ్యాపకురాలు మోహన్ వల్లి మరియు పూర్వ విద్యార్థులు కళాశాలను సందర్శించి తమ కళాశాలకు సేవా భావంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయంగా 85000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా కళాశాల గేటు నిర్మాణానికి ప్రస్తుతం పని చేస్తున్న హిందీ అధ్యాపకురాలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ విద్యాలయ వలసపల్లి పూర్వ విద్యార్థులు నరేందర్ రెడ్డి, తనకంటి జ్ఞానేశ్వర్, జొన్న యుగంధర్, భాస్కర్ రాజు, శివానందరెడ్డి, తోట చంద్రమౌళి, మానసిక వైద్య నిపుణులు రాధిక,శ్రీకాంత్ రెడ్డి, పవన్ గణేష్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల అభివృద్ధికి సహకరించిన పూర్వ విద్యార్థులకు ప్రిన్సిపల్ ప్రభాకర్ మరియు కళాశాల సిబ్బందికృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ వీరిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది ముందుకొచ్చి కళాశాల అభివృద్ధికి తమ వంతు ఆర్థిక సహాయంగా పుర ప్రముఖ దాతలు కూడా తమ వంతుఆర్థిక సహాయం జూనియర్ కళాశాల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.

## గంజాయి కేసులో కీలక నిందితుడి అరెస్ట్...

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు, జిల్లాలో గంజాయి మరియు మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో మదనపల్లె డిఎస్పీ ఎస్.మహేంద్ర పర్యవేక్షణలో, ములకలచెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ సి. వెంకటేసులు మరియు పి.టి.యం. ఎస్ఐ బి. పరమేష్ నాయక్ బృందం శనివారం నిందితుడిని అరెస్ట్ చేశారు. వివరాల్లోకెళ్తే..శనివారం ఉదయం 9:30 గంటల సమయంలో ములకలచెరువు రైల్వే స్టేషన్ సమీపంలోని చింత చెట్టు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా అతని వద్ద దాదాపు 2 కేజీల ఎండు గంజాయి లభించింది. నిందితుడిని అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలానికి చెందిన కొర్ర అర్జున్ (35) గా గుర్తించారు. నిందితుడు2024 జనవరిలో మదనపల్లెకు చెందిన ఓబులేసు (అలియాస్ శాంసంగ్) అనే వ్యక్తి నిందితుడు అర్జున్ వద్దకు వెళ్లి 110 కేజీల గంజాయి కోసం ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీని కోసం ఓబులేసు లక్ష రూపాయలఅడ్వాన్స్‌కూడా చెల్లించాడు. ఒప్పందం ప్రకారం నిందితుడు 110 కేజీల గంజాయిని అప్పగించగా, మిగిలిన సొమ్మును తర్వాత అకౌంట్ లో వేస్తానని ఓబులేసు నమ్మబలికాడు. అయితే ఓబులేసు నుండి రావాల్సిన మిగిలిన డబ్బుల కోసం వేచి చూస్తున్న క్రమంలో, ములకలచెరువు సమీపంలో పోలీసులకు దొరికిపోయాడు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెంకటేశులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మురళి, మహేష్, భార్గవ్, బావజాన్, మౌలాలి పాల్గొన్నారు



## ఆధార్ స్పెషల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

మున్సిపల్ కమిషనర్ ముని కుమార్



**పులివెందుల మేజర్ న్యూస్: :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే ఆధార్ స్పెషల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాలైన ప్రభుత్వ పథకాలు పొందాలంటే తప్పనిసరిగా ఆధార్ కార్డు కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఆధార్ స్పెషల్ క్యాంపులను ఫిబ్రవరి రెండో తారీకు 2026 మార్చి 6 వ తారీకు 2026 పులివెందుల మున్సిపాలిటీ ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు 2,3 తేదీల లో బాలాజీ జూనియర్ కళాశాల నగరిగుట్టలో నాలుగు ఆరు తేదీలలో శ్రీ సాయి జూనియర్ కళాశాల ప్రశాంతి నగర్ లో ఆధార్ నమోదు కేంద్రాలను నిర్వహిస్తున్నామన్నారు ఆధార్ స్పెషల్ క్యాంపుల్లో ఆధార్ సంబంధిత సేవలను విద్యార్థులు వినియోగించుకోవాలని కోరుతున్నామన్నారు

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీవిరమణ అనేది తప్పనిసరి అని మండల అధ్యక్షురాలు ఆవులనాగశ్రీలక్ష్మి తెలిపారు. సంబేపల్లి ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తూ శనివారం పదవి విరమణ పొందారు ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సంబేపల్లి ఎం పీడీవో గా వెంకటసుబ్బారెడ్డి తక్కువ కాలం పని చేసిన అందరి మన్ననలు పొందారన్నారు. అంకిత భావంతో ఆయన చేసిన సేవలను మరువలేమ న్నారు. తన కిందిస్థాయి ఉద్యోగిని కానీ గౌరవంగా పలకరించే వారన్నారు. ఉద్యోగరీత్యా పనిచేసిన అన్ని ప్రాంతాలలోనూ మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఆయురారోగ్యాలతో గడపాల న్నారు. అనంతరం శాలువాకప్పిపూలమాలతోఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఆవుల విష్ణు వర్ధన్ రెడ్డి, తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి,వైస్ ఎంపీపీ కేతంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మండల నాయకులు కేతంరెడ్డి వాసుదేవ రెడ్డి, కాశీమ్షిష్ట్ర అంచల రామచంద్ర ఎంపీటీసీ భద్రయ్య గ్రామ సచివాలయ సిబ్బంది రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పేదలకు భరోసా

పింఛన్లు పంపిణీ చేసిన చమర్తి జగన్ మోహన్ రాజు

**సిద్దవటం,మేజర్‌న్యూస్;** ప్రతినెలా పేదలకుఅందించే పెన్షన్ వారికి భరోసా అందిస్తుందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. పేదల ముఖంలో చిరునవ్వు చూడాలని,ఆర్థిక ఇబ్బందులను గట్టెక్కించాలనే ఉద్దేశంతో,సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నట్లు తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శనివారం నాడు సిద్ధవటం మండలం మూలపల్లె గ్రామం నందు పర్యటిస్తూ ప్రభుత్వ అధికారులుతెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పేదల సేవలో– ఎన్టీఆర్‌భరోసాపెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు చమర్తి జగన్ మోహన్ రాజు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ వితంతు,వృధ్ధాప్య, దివ్యాంగులకు ఆర్థిక భరోసాఉండేలాపింఛన్లుపెంచినట్లు,ఆ మొత్తాన్ని సకాలంలో వారికి అందించి, ముఖ్యమంత్రిచంద్రబాబుతనమాట నిలబెట్టుకున్నారని చమర్తి తెలియజేశారు. ఈకార్యక్రమంలోప్రభుత్వ అధికారులు,సిద్ధవటం తెలుగుదేశం పార్టీ మండలముఖ్యనాయకులు,కార్యకర్తలు,అభిమానులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పేదలకు వరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

– పెన్షన్ అందిన వేళ... లబ్ధిదారులలో ఆనంద హేళ – టిడిపి జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరమని టిడిపి జిల్లా అధ్యక్షులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని మహేశ్వర్ నగర్, క్రాంతి నగర్ కాలనీలలో లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. మండల కూటమి ఇన్చార్జ్ తప్పెట్ల మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేష ఫణి టిడిపి నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఆయన లబ్ధిదారుల కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజల కష్టాలు తెలిసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని సమాజంలో ప్రతి ఒక్కరూ ఎదగాలనినిరంతరం ఆరాట పడుతుం టారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఒకరోజుముందే పెన్షన్లను అందజేయడంతో అవ్వ తాతలు ,వితం తువులు, దివ్యాంగులు మోహాలలో ఆనందం వెల్లి విరుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగరాజు, వైస్ చైర్మన్ జంగంరెడ్డిజగదీశ్వర్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సింగిల్ విండోమాజీడైరెక్టర్‌కత్తిప్రతాపరెడ్డి,పార్టీ నాయకులు ఎస్.నరసింహారెడ్డి,రమేష్‌రెడ్డి,సుంకర నాగేశ్వర రావు, తుంగ చంద్రమోహన్, కొండారెడ్డి లతో పాటుకూటమినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీవారి లడ్డూని అపవిత్రం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

– జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు డిమాండ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వుతోపాటు కెమికల్స్ రసాయనాలతో కల్తీ నెయ్యిని ఉపయోగించడం అత్యంత హేయమైన చర్య అని మదనపల్లి జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు తీవ్రంగా ఖండించారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలియుగ దైవమైన శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేయడం ద్వారా గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని ఆయన మండిపడ్డారు. ఈ మహా పాపానికి ఒడిగట్టిన వారిని,దీని వెనుక ఉన్న సూత్రధారులనువదిలిపెట్టకూడదని,(సిట్) విచారణ ద్వారా వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత టిటిడిలో ప్రక్షాళన మొదలైందని,మళ్ళీ తిరుమల పవిత్రతను కాపాడటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.దైవ కార్యాల్లో రాజకీయ ప్రయోజనాల కోసం నాణ్యత లేని వస్తువ ులను వాడటం అక్షంతవ్యమైన నేరమని, బాధ్యులు ఎంతటివారైనాచట్టంముందు నిలబెట్టాలని కోరారు.

# రోడ్డుపైకి చేరిన మురుగు నీరు : ఇక్కట్లకు గురవుతున్న ప్రజలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక 10వ వార్డు శ్రీరాములపేటలో రోడ్డు పైకి మురుగు నీరు చేరి, ప్రజలుఇక్కట్లకు గురవుతున్నారు. కాగా సంబంధిత కౌన్సిలర్లు కానీ, మున్సిపల్ సిబ్బంది కానీ పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు తెలిపారు. వివరాల్లోకెళితే.... పట్టణ పరిధిలోని శ్రీరాముల పేటలో కాన్పులాసుపత్రి ప్రక్కన వున్న సందులో మురుగునీరు రోడ్డు పైకి చేరింది. దీంతో దుర్గంధం వలన స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. దీంతో పాటు ఈ వీధిలో సచివాలయం వుండటంతో ఇటుగా వచ్చే వారికి, పాదచారులకు, ఈ రోడ్డు గుండా గాంధీ రోడ్డు, శివాలయం సెంటర్ వైపు వెళ్లే వాహనదారులు కూడా ఈ మురుగునీరు రోడ్డు పైకి చేరడం వలన ఇబ్బందులకు గురవుతున్నారు.దాదాపు గత 2 రోజుల నుండి ఇదే దుస్థితివుందని స్థానికులు తెలుపుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే దోమలు వృద్ధి చెంది తమకు జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలుతాయని స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. కాగా వార్డుకుచెందినటిడిపినాయకులు దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి,నల్లబోతులనాగరాజువిషయాన్ని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళినా చర్యలు ఇంతవరకు లేవని పేర్కొ న్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్పందించి ఈ పరిస్థితిని క్రమబద్ధీకరించి తమను దుర్గంధం, అంటువ్యాధుల నుండి కాపాడాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. కాగా ఈ దిశగా మున్సిపల్ అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే..



# ఈనెల 3,4 తేదీలలో సిటిఎం శ్రీనలవీర గంగా భవాని జాతర

– జయప్రదం చేయాలని బిజెపి నేత ఓసూరి కిరణ్ పిలుపు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 3 మరియు 4వ తేదీలలో మదనపల్లె మండలం సిటియం చిన్నతిప్పసముద్రంలో భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా శ్రీనలవీర గంగా భవాని అమ్మవారి జాతర జరుగుతుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓసూరి కిరణ్ కుమార్ తెలిపారు.ఇందులో భాగంగా 1వ తేది ఆదివారం నుండి 5 వతేది గురువారం వరకు గ్రామ దేవత శ్రీనలవీర గంగాభవాని అమ్మవారి జాతర జరుగుతుందని తెలిపారు.ఆదివారం మూల విరాట్టుకు పంచామృతాభిషేకం,రాత్రి 10 గంటలకు అమ్మవారి ఆలయ ప్రవేశం,స్వస్తిపుణ్యాఃవచనము జాగరణ,2వ తేది సోమవారం సిద్దుల భుక్తి,అమ్మవారి ఊరేగింపు,పల్లె బాణాలు,3వ తేది మంగళవారం సిళ్ళు,రాత్రి తిరుణాల అమ్మవారి ఊరేగింపు,4వ తేది బుధవారం పగలు తిరుణాల, కళ్ళిపాటు,అమ్మవారి ఊరేగింపు,5వ తేది గురువారం దోపు తిరుణాల,ఎద్దుల పరష ప్రారంభమవుతుందని వెల్లడించారు.కావున భక్తాదులందరూ అమ్మవారి జాతరలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావలెయునని కోరారు.కాగా రైల్వేగేటు వద్ద అధిక శక్తి కలిగిన కరెంటు తీగలు ఉండదం వల్ల చాందీని బండ్లు ఎత్తుభూమి నుండి 14 అడుగుల లోపల మాత్రమే ఉండేవిధంగా జాగ్రతలు



తీసుకోవాలని సూచించారు.అలాగే జాతరను పురస్కరించుకొని అధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేయడంతోపాటుపారిశుధ్యం,మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని,రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేసి రాకపోకలకు రహదారిని ఏర్పాటు చేయాలని కోరారు.ఖ

# నిజ రూప దర్శనంలో స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం పరిధిలోని వల్లె ర వారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు మాఘ మాసం ఆరంభంతో రెండవ శనివారం శని త్రయోదశి సందర్భంగా భక్తులకు నిజరూప దర్శనమిచ్చారు. మాఘమాసం త్రయోదశి సందర్భంగా దేవస్థానము నందు ప్రత్యేక హోమం స్వామి వారికి తైలాభిషేకం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామి అమ్మ వారు వచ్చిన భక్తులకు నిజ రూప దర్శనం లో దర్శనం ఇచ్చారు, శని త్రయోదశి రోజున లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడం వలన ఏలినాటి శని దోషం నవగ్రహ దోషాలు తొలగిపోయి పూర్వజన్మ పితృశాప దోషాలు తొలగి గృహంలో ఉన్నటువంటి నవగ్రహ దోషాలు వాస్తు దోషాలు అన్నీ కూడా తొలగి పోతాయి అని ఋణ బాధలు తిరి ధన ఆకర్షణ శక్తి పెరుగుతుందని నవగ్రహాలన్నీ కూడా లక్ష్మీనరసింహస్వామి ఆధీనంలో ఉంటాయని అందుచేతనే స్వామివారికి తైలాభిషేకం నిర్వహించడం జరిగినది ఆలయ పూజారి తెలిపారు, వచ్చిన భక్తులు మాట్లాడుతూ స్వామిరు చూడడానికి కనులవిందుగా ఉన్నారని గతంలో శని త్రయోదశి రోజున స్వామివారిని దర్శించుకోవడం వలన మాకు అనుకున్న పనులు నెరవేరాయని, అలాగే దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తీరాయి అని తెలిపారు,తదుపరి వచ్చిన భక్తులకు స్వామివారి తైలం దీప ఒత్తులను స్వామి వారి తాంబూలం అందించడం జరిగినది, తదుపరి అన్నదాన కైంకర్యం తెలంగాణ రాష్ట్రం కి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త శ్రీ కండే.తులసీదాస్ ధర్మపత్ని నిర్మలాదేవి నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీతారామ్ వర్మ కుటుంబ సభ్యులు పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు



# శ్రీ శ్యామలా మాతంగి దేవి ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా ముగింపు



**చెన్నూరు మేజర్‌న్యూస్:** శ్రీ శ్యామలా మాతంగి దేవి ఆలయంలో జరుగుచున్న ద్వితీయ వార్షికోత్సవాలు చివరి రోజున భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ అభినవోదండ విద్యా శంకర భారతి స్వామి వారి ఆధ్వర్యంలో శిష్యబృందం అమ్మవారికి అష్టోత్తర శత కలశ అభిషేకం,లలితసహస్రనామపారాయణం, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి హోమం, పూర్ణాహుతి ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ ప్రాంగణమంతా మంత్రోచ్చారణలతో,భక్తిశ్రద్ధలతో నిండిన ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



## కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ పెన్షన్లు..



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** నేటి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు శ్రీరామరక్ష గా నిలిచాయని రాష్ట్ర టిడిపి బీసీ ఉపాధ్యక్షుడు తులసీధర్ నాయుడు కొనియాడారు. శనివారం ఎద్దులవారి పల్లి పంచాయతీ దళితవాడలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను నాయకులు నరసింహులునాయుడు, నారాయణలతో కలిసిపంపిణీచేశారు. నాటి వైకాపా ప్రభుత్వంఅవినీతి,అక్రమాలు,దౌర్జన్యాలు,భూ,ఇసుక,మట్టి, మైనింగ్ మాఫి యా, కల్తీ మద్యం తో పాటు సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేసిదోచుకున్నట్లు విమర్శించారు.నేడు కేంద్ర, రాష్ట్ర డబుల్ ఇంజన్ సర్కార్‌కు 15ఏళ్లు తిరుగు లేదని ధీమా వ్యక్తం చేశారు. మాజీ సీఎం జగన్ పాదయాత్ర కాదు పొర్లు దండాలు పెట్టినా అధికారం పగటి కలలేనన్నారు. కార్యక్రమంలోటిడిపి,కూటమినాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## తిరుమల లడ్డూ పై కూటమి నేతల దుష్ప్రచారం పై మాజీ ఎమ్మెల్యే పరిహార పూజలు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక బొల్లవరంలోని వెంకటేశ్వర స్వామి గుడిలో శనివారం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పరిహార పూజలు నిర్వహించారు. అనంతరం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని విష ప్రచారానికి తెరలేపిన నేపథ్యం, రాష్ట్ర చరిత్రలో చంద్రబాబు చేసిన అతిపెద్ద కుట్ర నేటితో సమాప్తమని, అందుకు నిదర్శనం నేటి కోర్టు తీర్పు అని, ఇది వై.యస్.ఆర్.సి.పి తరపున జగన్ మోహన్ రెడ్డి పాలనకు నిజాయితీకి నిదర్శనం అని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలు అన్ని ప్రజలు గమనిస్తున్నారని, త్వరలో తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసిన సయ్యద్ మెహతాజ్ బేగం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసే కార్యక్రమం శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం పాల్గొని, జగడం పల్లి బాలాజీ నగర్ పరిధిలో ఉన్న అర్హులైన లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి స్వయంగా పెన్షన్లు ను అంద జేశారు. ఈ కార్యక్రమం రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆదేశానుసారం, వీఆర్వో ఈశ్వరయ్య , సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని నిర్వహించారు. వృద్ధులు, వికలాంగులు, విధవులు వంటి లబ్ధిదారులు ప్రభుత్వ సహాయాన్ని ఒక దినం ముందు అందు కోవడంపట్లసంతృప్తివ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తోందని ఆమె అన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా సమాజంలోని బలహీన వర్గాలకు భరోసా కల్పించడం జరుగుతోంది. పేదల ఇంటి తలుపు వద్దకే ప్రభుత్వ సహాయం చేరేలా తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకం అని అన్నారు. అదేవిధంగా, గతంతో పోలిస్తే ఈ ప్రభుత్వం పెన్షన్ల పంపిణీలో పారదర్శకతను పెంచి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే విధంగా వ్యవస్థను మరింత బలోపేతంచేసిందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, నిరాశ్రయులు, దివ్యాంగులు ఆర్థికంగా ఆత్మగౌరవంతో జీవించేందుకు ఈ పథకం దోహదపడుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమాన్ని ప్రధానధ్యేయంగాపెట్టుకొని పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు దూర దృష్టి పాలన వల్లే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసు కొస్తున్నా యని స్థానికులు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్ర మంలో స్థానిక పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొని ప్రభుత్వ కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు. లబ్ధిదారులు తమకుఇంటివద్దకేపెన్షన్ముందుగా అందజేయ డంపై సీఎం చంద్రబాబు నాయుడు కి, కూటమి ప్రభుత్వానికి లబ్ది దారులు కృతజ్ఞతలు తెలిపారు.

# పించన్ సొమ్మును సద్వినియోగం చేసుకోండి



**పీలేరు మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు ఒ.రమా దేవి పీలేరులో ఎన్టిఆర్ సామాజిక పించన్లను సచివాలయ సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 1 న ఆదివారం కాబట్టి ముందు రోజే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పించన్లు పంపిణీ జరుగుతోంది అన్నారు. లబ్ధిదారులు సైతం ఒకరోజు ముందుగానే పింఛన్లు అందడం చాలా సంతోషంగా ఉందని తెలిపారని అన్నారు. ఇదేవిధంగా ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికీ అందించడంలో కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా ముందుఉండడం హర్షించదగ్గ విషయం అన్నారు. లబ్ధిదారులు పింఛన్ సొమ్మును జాగ్రత్తగా మీ ఆర్థిక పరిపుష్టికి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# “కూటమి కథ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్‌లోనే... వైఎస్ జగన్ పై షర్మిలమ్మ విషప్రచారం



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** పీసీసీ అధ్యక్షురాలు షర్మిలమ్మ అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి నేతలను కనీసం విమర్శిం చకుండా... ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ చీఫ్ వై.ఎస్. జగన్ ను మాత్రమే విమర్శిస్తే దానిని ఎల్లో మీడియా బ్యానర్ ఐటెంగా రాయడం చూస్తే దీని వెనుక కూటమి నేతల కథ, స్క్రీన్ ప్లే, నిర్మాత, డైరెక్షన్ ఉన్నట్లు స్పష్టమైందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం, బద్వేలు నియోజకవర్గాల పరిశీలకుడు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం ఉదయం ఖాజీపేట మండలం, దుంపలగట్టులోని తన స్వగృహంలో రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ... వై.ఎస్. జగన్ తన ప్రభుత్వ హయాంలో జనరంజక పాలన సాగించి నందుకు కా? తాను చెప్పిన వాగ్దానాలను 95 శాతానికి మించి అమలు పరిచినందుకు కా? జగన్ పాలనపై కేంద్ర శిక్షిత సంస్థ ప్రశంసలు కురిపించినందుకు కా? ఎన్నికల ముందుకూటమి నేతల విష ప్రచారాన్ని అబద్ధాలని స్పష్టమైనందుకా? జగన్ చెప్పినం దుకా? ఎందుకు జగన్ అధికారానికి తగరా? పాదయాత్రను ఎందుకు నమ్మరు? షర్మిలమ్మకు దమ్ము, ధైర్యం ఉంటే చెప్పాలని రెడ్యం సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం, నేతలు సమస్యలలో శతమతం అవు తుంటే... ఇబ్బందులు ఎదుర్కొంటుంటే డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా షర్మిలమ్మ ప్రత్యక్షమవు తారని... మిత్రపక్షంగా ఆడుకుంటారని ఆయన ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్‌పై విమర్శలు చేసి నందుకే కాంగ్రెస్ షర్మిలమ్మకు పీసీసీ అధ్యక్ష పదవి ఇచ్చారా? అని ఆయన నిలదీశారు. వైఎస్సార్ సీపీ అగ్ర నేతలు, జగన్ కు అతి ముఖ్యమైన వారందరినీ భయపెట్టడం, బెదిరిం చడం కోసం కూటమి ప్రభుత్వం జైళ్లకు పంపిం దని, తద్వారా వారందరూ జైళ్ల నుండి బయటకు వచ్చాక గతంలో కంటే రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తు న్నారని, దాంతో కూటమి నేతల ఆశలపై నీళ్లు చల్లినట్లయిం దన్నారు. వారు జైళ్లకు పంపి సాధించింది శూన్యమన్నారు. మహిళల ఆత్మ గౌరవం, ఆత్మాభిమానం, నైతికత, మహిళల జోలికి వస్తే తోలు తీస్తాం, మాది సనాతన ధర్మం అంటూ చింతమణి శ్రీరంగ నీతులు చెప్పే చంద్రబాబు, పవన్, లోకేష్ లు జనసేన ఎమ్మెల్సీ అరవ శ్రీధర్ భూత పురాణం, శృంగార చేష్టలపై తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేయకుండా... జైలుకు పంపకుండా ఉత్తచార చర్యలు జరిపిన బాధితురాలిపైనే ఎమ్మెల్సీ తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేయడం ప్రపంచంలో ఎనిమిదో వింత అని రెడ్యం వంగ్యాస్త్రాన్ని సంధించారు

# బోవిళ్ళ రామచంద్రారెడ్డికి కడప డిసిసిబి చైర్మన్ మంచూరు పరామర్శ



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు గ్రామపంచాయతీకి చెందిన టిడిపి నాయకులు బోవిళ్ళ రామచంద్రారెడ్డి ఇటీవల బైక్ పై ప్రమాదవశాత్తు జారి కింద పడి కాలు విరగడంతో ఆయన కర్నూల్ లోని ఓ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స తీసుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు విషయం తెలుసుకున్న కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శనివారం ఆయన నివాసంలో పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు ఈ కార్యక్రమంలో అట్లూరు ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డియ్య , రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులరెడ్డి, బోవిళ్ళ నరసింహ రెడ్డి, మట్టి ఈశ్వర్ రెడ్డి, బోవిళ్ల సుధాకర్ రెడ్డి, అట్లూరు సంజీవ్, నవీన్ రెడ్డి, ఎంపీటీసీ చిన్న, చెంచిరెడ్డి , తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# యూనివర్సిటీల నిధుల మళ్లింపు నిర్ణయం దారుణం

## తక్షణమే వెనక్కు తీసుకోవాలి: ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్



**కడప, ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని యూనివర్సిటీలకు చెందిన వందల కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్‌కు బదిలీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం యూనివర్సిటీలకు గొడ్డలి పెట్టులాంటిదని ఆర్ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ తీవ్రంగా విమర్శించారు. శనివారం కడపలో నిర్వహించిన ఆర్ఎస్ఎఫ్ విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ, దేశానికి మూలస్తంభాల్లాంటి యూనివర్సిటీల నిధులను దారి మళ్లించడం అత్యంత దారుణమని అన్నారు. పరిశోధన, బోధన రంగాల్లో కీలక పాత్ర పోషించాల్సిన యూని వర్సిటీల ఆర్థిక స్వేచ్ఛను హరించడం ద్వారా భవిష్యత్ తరాల విద్యను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగాఉన్న యూనివర్సిటీల నిధులు ఇప్పటికే బ్యాంకుల్లో డిపాజిట్ల రూపంలో ఉన్నాయని, అవి విద్యార్థులు ఫీజులుగా చెల్లించిన సొమ్మేనని గుర్తు చేశారు. ఆ నిధులను యూని వర్సిటీల అభివృద్ధి, మౌలిక వసతులు, పరిశోధన కార్యక్రమాల కోసం వినియోగించాల్సి ఉండగా, ఫైనాన్స్ కార్పొరేషన్‌కు బదిలీ చేయడం అన్యా యమని అన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఉన్నత విద్యామండలి, యూనివర్సిటీ అధికారులపై ఒత్తిళ్లు తెచ్చి నిధుల మళ్లింపుకు ప్రయత్నిస్తే విద్యార్థి లోకం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కు తీసుకోకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన స్పష్టం చేశారు.

# పెన్షన్ల కోసం పండుటాకుల పాట్లు...

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం ముద్దలదొడ్డి (బాలిరెడ్డి గారిపల్లి) పంచాయతీలోని 22 గ్రామాలకు సెల్ టవర్ లేక ప్రభుత్వ కార్యక్ర మాలు నిలిచిపోతున్నాయి. శనివారం పెన్షన్లు పంపిణీ కోసం అధికారులు వృద్ధులను విధి లేని పరిస్థితుల్లో గుట్టలు ఎక్కించి నెట్వర్క్ ఉన్న చోటికి రమ్మని చెప్పడంతో విధి లేని పరిస్థితుల్లో వృద్ధులు, వికలాంగులు, వితంతు వులు పెన్షన్ కోసం ముప్పు తిప్పలు పడి గ్రామానికి సుదూర ప్రాంతంలోని గుట్టలు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. సెల్ టవర్ నిర్మాణం చేపట్టాలని గత ఆరు మాసాలుగా స్థానిక టిడిపి రాజంపేట పార్లమెంటు రైతు నాయకుడు వెంకట్ రెడ్డి బృందం ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్, నిశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి లకు ఫిర్యాదులు చేశారు. సెల్ టవర్ లేకపో వడంతో పెన్షన్ దగ్గర నుండి ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకం సకాలంలో అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వ యం త్రాంగంస్పందించిసెల్‌టవర్ నిర్మాణానికి సహకరించాలని టిడిపి రాజంపేట రైతు నాయకుడు వెంకట్రెడ్డి, స్టోర్ డీలర్ సుధాకర్, ప్రజలు కోరుతున్నారు.



# శ్రీనివాస ఫార్మసీ కాలేజ్ యాజమాన్యం చేసిన అప్పుల నుండి విద్యార్థుల భవిష్యత్తును కాపాడండి

## విద్యార్థి యువజన ప్రజా సంఘాల డిమాండ్



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్ద శెట్టి పల్లె గ్రామంలో ఉన్న శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ కళాశాల వద్ద విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టారు. కళాశాల అప్లికేషన్ రెన్యువల్ చేసేందుకు ఢిల్లీ నుంచి వచ్చిన అధికారులు రెండవ రోజు తనిఖీలు చేయకుండానే ఒక రోజుకే వెళ్లిపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యం చౌడయ్య అప్పులు చేసి ఐపి దాఖలు చేశారని , కళాశాలకు ఉన్న ఆస్తులను పలువురికి అక్రమంగా విక్రయించారని , ఇవన్నీ ఢిల్లీ నుంచి వచ్చిన అప్లికేషన్ అధికారులు పరిశీలించకుండానే వెళ్లిపోయారని , అధికారులపై కళాశాల యాజ మాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాలుగా విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకొని వారికి సరైన ఫ్యాకల్టీని లేకుండా , విద్య బోధించకుండా ఫీజులు వసూలు చేసిన చౌడయ్యను అరెస్టు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు పి ఎస్ వై ఎఫ్ కన్వీనర్ ఓబులేష్ కత్తి, రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముల్లపాకు ప్రతాప్ రెడ్డి, ఎస్టీ ఎరుకల విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర నాయకుడు ఎరుకల ప్రసాద్ బహుజన సమాజ్ వాది పార్టీ ప్రొద్దుటూరు నాయకులు తిట్ల రవి కిరణ్ కళ్యాణ్ అఖిలభారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ప్రొద్దుటూరు నాయకులు పీటర్, రాజు ప్రవీణ్ బయన్న సురేష్ శీను చంద్ర తదితరులుపాల్గొన్నారు

# సంత్ గురు రవిదాస్ జయంతోత్సవాల కన్వీనర్‌గా హరినారాయణ రావు



**కడప టౌన్, మేజర్ న్యూస్:** బిజెపి ఎస్సీ మోర్చా వై.ఎస్.ఆర్. కడప జిల్లా అధ్యక్షులు పుట్టిక వెంకట రమణ అధ్వర్యంలో సంత్ గురు రవిదాస్ 649వ జయంతి ఉత్సవాలను శనివారం నుంచి ఈనెల 7 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమానికి భాజపా సీనియర్ నాయకులు వై. హరి నారాయణ రావు ను కన్వీనర్ గా,మరో ముగ్గురిని కో-కన్వీనర్ లు గా బిజెపి ఎస్‌సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేశ్ నియమించారు. ఈ సందర్భంగా కడప జిల్లాలో ఫిబ్రవరి 1 వ తేదీన పార్టీ కార్యాలయంలో జయంతి ఉత్సవాలను ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకట సుబ్బా రెడ్డి,ఎస్‌సి మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్ పుట్టిక వెంకట రమణ,బిజేపి నాయకులు కార్యకర్తలు పాల్గొంటారనో హరినారాయణ తెలిపారు. తదుపరి కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. అనంత కేశవ రావు, బిజేపి ఎస్‌సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి. మాచునూరు హరి కృష్ణ, బిజేపి ఎస్‌సి మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ లు ఈ కార్యక్రమం లో పాల్గొంటారని యాపమాని హరి నారాయణ రావు తెలిపారు. నాగ్గాల్ల రవి కుమార్,పి. వెంకట సుబ్బయ్య,శ్రీధర్ లను కో కన్వీనర్ లుగా నియమించారని ఆయన తెలిపారు

# నేడు సిఐటియు జిల్లా విస్తృత సమావేశమును జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ పిలుపు

**పులివెందుల, మేజర్ న్యూస్:** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సిఐటియు)జిల్లా విస్తృత సమావేశం ఆదివారం యుటిఎఫ్ ఆఫీసులో ఉదయం 11 గంటలకు కడపలో జరుగుతుందని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసు ల రెడ్డి ,మనోహర్ జిల్లా కోశాధికారి బి లక్ష్మీదేవి లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ ,జి ఓబులకొండ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. కనుక జిల్లా వ్యాప్తంగా మనకు వున్న అన్ని మండల, రంగాల కమిటీలు , ముఖ్యమైన నాయకత్వం సమయానికి సకాలంలో హాజరుకావాలని కోరారు.

# శివ మాల దీక్షాదారులకు అన్నప్రసాద వితరణ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక శివాలయంలో శనివారం శివ మాల దీక్షాదారులకు టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దాదాపు 200 మంది శివ మాల దీక్షాదారులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసిన తరహాలోనే ఈ సంవత్సరం కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు.

# దువ్వూరులో అధ్వానంగా జియో సిగ్నల్

### - వినియోగదారుల తీవ్ర ఇబ్బందులు

**దువ్వూరు,మేజర్ న్యూస్ :** దువ్వూరు మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో జియో నెట్‌వర్క్ సేవలు అత్యంత అధ్వానంగా తయారయ్యాయని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా సిగ్నల్ వ్యవస్థ సరిగా లేక కాల్ డ్రాప్స్, ఇంటర్నెట్ స్లో అవ్వడం వంటి సమస్యలతో సతమతమవుతున్నామని వారు ఆవేదనచెందుతున్నారు. దువ్వూరు మండలంలోజియో వాడే వారి సంఖ్య విపరీతంగా పెరిగినప్పటికీ, దానికి అనుగుణంగా సిగ్నల్ ఫ్రీక్వెన్సీని పెంచడంలో యాజమాన్యం విఫలమైందని స్థానికులు విమర్శిస్తున్నారు. నెట్‌వర్క్ సమస్యలపై స్థానిక జియో సిబ్బందిని సంప్రదిస్తే వారు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని, కస్టమర్లకు కనీస గౌరవం ఇవ్వకుండాసమాధానాలు చెబుతున్నారని ఆరోపిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నెట్‌వర్క్ మెరుగుపడే వరకు ఎవరూ కొత్తగా జియో కనెక్షన్లు తీసుకోవద్దని ఇతర నెట్‌వర్క్‌ల నుండి జియోలోకి మారవద్దని బాధితులు సూచిస్తున్నారు. ఉన్న కస్టమర్లకే సరైన సేవలు అందించలేని సంస్థ, కొత్తవారిని చేర్చుకోవడం వల్ల సమస్య మరింత పెరుగుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. జియో నెట్వర్క్ సంబంధించిన ఉన్నతాధికారులు వెంటనే స్పందించి దువ్వూరు మండలంలో అదనపు టవర్లను ఏర్పాటు చేయాలని, మొండిగా వ్యవహరిస్తున్నసిబ్బందిపైచర్యలుతీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

# మిట్స్ వర్శిటీలో సేల్స్,మార్కెటింగ్ వ్యూహాలపై అతిథి ఉపన్యాసం





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల (మదనపల్లి ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగం వారు మదనపల్లి సమీపంలో గల (మదనపల్లి ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగం వారు మిట్స్ ఐఐసి ఆధ్వర్యంలో స్టార్టప్స్ కోసం సమర్ధవంతమైన సేల్స్ అండ్ మార్కెటింగ్ వ్యూహాలుఅనే అంశంపై విద్యార్థులకు అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతికి చెందిన కొటాక్ లైఫ్ ఇన్సూరెన్స్ కో ఆపరేటివ్ లిమిటెడ్ డిప్యూటీ చీఫ్ మేనేజర్‌ట్రైనింగ్,పి.రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టార్టప్స్ ప్రారంభ దశలో ఎదురయ్యే సవాళ్లు,మార్కెట్ అవసరాలను గుర్తించడం,వినియోగదారులను ఆకర్షించే విధానాలు వంటి అంశాలపై అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతోపాటు వ్యాపార దృష్టికోణంకూడాకలిగిఉండాలని,పరిశ్రమ ఆధారిత విద్య మరియు ప్రాక్టికల్ అనుభవం స్టార్టప్ విజయానికి కీలకమన్నారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో డిజిటల్ మార్కెటింగ్, బ్రాండింగ్ మరియు కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్ మెంట్ ఎక్కువగా ప్రభావం చూపుతున్నా యన్నారు. సరైన సేల్స్ మరియు మార్కెటింగ్ వ్యూహాలు అమలు చేయడం ద్వారా నూతన ఆవిష్కరణలు వేగంగా అభివృద్ధి చెందగలవని తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా,ఆన్‌లైన్ ప్రచారం ద్వారా వ్యాపారాన్ని విస్తరించవచ్చుని సూచించారు. విద్యార్థులు సరైన కమ్యూనికేషన్ స్కిల్స్,మార్కెట్ అవగాహన,సేకరించిన సమాచారాన్ని పరిశీలించి, అర్థంచేసుకుని సరైన ఆలోచనలతోపాటు ప్రాక్టికల్ అనుభవం ఉంటే స్టార్టప్స్‌లో వేగంగా అభివృద్ధి చెందదడంతోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ ఆర్. కల్పనా,కో-ఆర్డినేటర్ టి.పవన్,కో-కోఆర్డినేటర్ డాక్టర్ చొక్కనాథన్ విద్యార్థులు పాల్గొన్నారు. ఆకర్షించే విధానాలు వంటి అంశాలపై అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతోపాటు వ్యాపార దృష్టికోణం కూడా కలిగి ఉండాలని,పరిశ్రమ ఆధారిత విద్య ప్రాక్టికల్ అనుభవం స్టార్టప్ విజయానికి కీలకమన్నారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో డిజిటల్ మార్కెటింగ్, బ్రాండింగ్ మరియు కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ ఎక్కువగా ప్రభావం చూపుతున్నాయ న్నారు. సరైన సేల్స్ మరియు మార్కెటింగ్ వ్యూహాలు అమలు చేయడం ద్వారా నూతన ఆవిష్కరణలు వేగంగా అభివృద్ధి చెందగలవని తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా,ఆన్‌లైన్ ప్రచారం ద్వారా వ్యాపారాన్ని విస్తరించవచ్చునని సూచించారు. విద్యార్థులు సరైన కమ్యూనికేషన్ స్కిల్స్,మార్కెట్ అవగాహన,సే ఎకరించిన సమాచారాన్ని పరిశీలించి,అర్థం చేసుకుని సరైన ఆలోచనలతోపాటు ప్రాక్టికల్ అనుభవం ఉంటే స్టార్టప్స్‌లో వేగంగా అభివృద్ధి చెందదడంతోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ ఆర్. కల్పనా,కో-ఆర్డినేటర్ టి.పవన్,కో-కోఆర్డినేటర్ డాక్టర్ చొక్కనాథన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగి విరమణ ఒక వరం

**తొండూరు మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొండూరులో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలుమల్లెంకొండు రాజలక్ష్మి 42 సంవత్సరాల సర్వీస్ ను పూర్తిచేసుకుని పదవి విరమణ కావడం జరిగింది . ఆమె తొండూరు గ్రామంలో నివసిస్తూ తొండూరు హైస్కూల్లోనే నే చదివి అక్కడే పని చేస్తూఅదే పాఠశాలలో పదవీ విరమణ కావడం అనేది విశేషం. పదవీ విరమణ సందర్భంగా రాజ్యలక్ష్మి పదవి విరమణ సందర్భంగా రాజ్యలక్ష్మి పాఠశాలకు 25వేల రూపాయలు విలువగల రెండు లాకర్ బీరువాలు వితరణగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తొండూరు మండల టిడిపి ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి , మండల విద్యాశాఖ అధికారి శివ ప్రసాద్‌శివప్రసాద్ యూనియన్ నాయకులు ఉపాధ్యాయులు బంధువులు స్నేహితులు శ్రేయోభిలాషులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఊరేగింపుగా తన ఇంటి దగ్గరికి పిలుచుకు రావడం జరిగింది

# ప్రాంగణ నియామకాల్లో సత్తాచాటిన విశ్వం ఇంజనీరింగ్ విద్యార్థులు

### - అభినందించిన కళాశాల ఛైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని విశ్వం ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు మరోసారి ఉత్తమ ప్లేస్‌మెంట్లతో కళాశాల ప్రతిష్టను పెంచారు. ఇటీవల విశ్వం ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ బెసెంట్ టెక్నాలజీస్, బెంగళూరు సంస్థలో కళాశాలకి చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ ప్లేస్‌మెంట్స్‌లో ఎం. గాయత్రి ఎఐ అండ్ డిఎస్ విభాగం, ఎన్. హేమలత - ఎంసిఏ,సి.దివ్యశ్రీ (సీఎస్‌ఈ),డి.రేష్మ - (సీఎస్‌ఈ),ఎం.చంద్రశేఖర్ - ఎంబిఐ విద్యా ర్థులు సాఫ్ట్‌వేర్ టెస్ట్ ఇంజినీర్/క్లౌడ్ ఇంజినీర్/డేటా అనలిస్ట్ వంటి కీలక హోదాల్లో ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రూ.5 లక్షల వేతన ప్యాకేజీ లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఎం.ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి,అధ్యాపకులు ప్లేస్‌మెంట్ సెల్ సమన్వయకర్తలు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ,వారి భవిష్యత్ వృత్తి జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు. నాణ్యమైన బోధన,పరిశ్రమకు అనుగుణమైన శిక్షణ మరియు నిరంతర మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు.

# పెన్షన్లు అందిన వేళ లబ్ధిదారుల్లో వెల్లివిరిసిన ఆనందం

### - ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి హర్షం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిన వేళ లబ్ధిదారుల్లో ఆనంద హేళ నెలకొందని ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) హర్షం వ్యక్తం చేశారు. శనివారం 14వ వార్డు పరిధిలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజారంజక పాలన అందిస్తున్నారన్నారు. తన ముందుచూపుతో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న విజనరీ లీడర్ అని కొనియా డారు. ముఖ్యంగాఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం దేశానికే ఆదర్శమని 1వ తేదీ ఆదివారం కావడం తో ఒకరోజు ముందే అనగా 31వ తేది పెన్షన్లను అందజేస్తున్న ఘనత ఏపీదేనన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధికిబాటలువేస్తున్నారన్నారు. సిసి రోడ్లు, మురుగునీటికాలువలు,తాగునీటీట్యాంకుల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలకు అధిక నిధులు కేటాయిస్తున్నారని,నిరంతరం ప్రజలతో మమేకమై వారిసమస్యలపరిష్కారానికిఅహర్నిశలు శ్రమిస్తున్నారనిప్రశంసించారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఆగిన ఆర్టీసీ ప్రయాణీకులకు ఇక్కట్లు



**కలకడ మేజర్ న్యూస్:** రోజువారి ప్రయాణికులను గమ్యా స్థానానికి చేర్చే ఆర్టీసీ బస్సు ఒక్కసారిగా ఆగిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం, మదనపల్లి టు డిపోకు చెందిన ముడియం వారి పల్లి కలకడ బస్సు గోపాలపురం సమీపంలో ఆగిపోయింది. ఈ మార్గంలో ఒకే ఆర్టీసీ బస్సు రోజువారి సేవలందిస్తోంది. ఆ బస్సు మినహా వేరే ప్రత్యామ్నాయ సౌకర్యం ముడియం వారి పల్లి వాసులకు లేదు. డిపో అధికారులు, బస్సులకు సరైన మరమ్మతులు చేయించకపోవడంతో ప్రయాణికులను గమ్యస్థానం చేర్చకనే రోడ్డుపైన అర్ధాంతరంగా ఆగిపోతున్నాయి. మదనపల్లి డిపో నుండి మెకానిక్ లు ఆలస్యంగా రావడంతో సర్వీసును సాయంకాలం నడిపారు. అసలే కండిషన్ లేని బస్సులకు సరైన మరమ్మతులు లేక ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలని పలువురు కోరుతున్నారు.

## వెల్లాల ఆలయానికి భారీ విరాళం

### – రూ 16,29,000 లక్షలు

**రాజుపాళెం, మేజర్ న్యూస్:** జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆలయ పునఃనిర్మాణానికి మార్కాపురం జిల్లాకు చెందిన దాత రూ16,29,000 లక్షలుఅందజేశారు ఇంత పెద్ద మొత్తంలో విరాళం అందుకోవడం ఇదే ప్రథమం మార్కాపురం జిల్లా కొమరోలు మండలం నర్సింపల్లె గ్రామానికి చెందిన ఆలమూరు బాల సంజీవరెడ్డి ఆలయ సిజిఎఫ్ కాంట్రిబ్యూషన్ కు బ్యాంకు నెఫ్ట్ ద్వారా దేవస్థానం ఖాతాకు శనివారంఈ మొత్తాన్ని జమ చేశారు దాత కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఆ దేవదేవుని ఆశీస్సులు ఉండాలని ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ పునః నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు దాతలు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారు ఇప్పటికే సిజిఎఫ్ కాంట్రిబ్యూషన్ కు సుమారుగారూ 67లక్షల వరకు విరాళాలు అందాయి భారీ విరాళంఅందించిన ఆలమూరు బాల సంజీవరెడ్డిని ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి మండల టిడిపి నాయకులు దుద్దేలసుబ్బిరెడ్డి దేవస్థానం మాజీ చైర్మన్ సుంకు గారి రామ సుబ్బారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వరరెడ్డి సహకారంతో జిల్లాలోనే వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆలయం ఎక్కడలేని విధంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుపై అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్న..!

### – ఆర్యవైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య...



**బద్వేల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత, అసభ్య వ్యాఖ్యలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను అంటూ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. గతంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి స్థాయిని పూర్తిగా మరిచి, సభ్య సమాజం తలదించుకునేలా రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని బూతులు తిట్టడం అత్యంత దిగజారుడు రాజకీయానికి నిదర్శనం.ప్రజాస్వామ్యంలో విమర్శలకు స్థానం ఉన్నా, అవి సంస్కారబద్ధంగా, గౌరవప్రదంగా ఉండాలి. వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం ప్రజా జీవితంలో ఉన్న నాయకులకు ఏమాత్రం శోభించవు. ఇటువంటి వ్యాఖ్యలతో అంబటి రాంబాబు గారు తన రాజకీయ అవగాహన స్థాయిని, సంస్కార రాహిత్యాన్ని ప్రజల ముందు మరోసారి బయటపెట్టుకున్నారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిపై ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం కేవలం రాజకీయ దౌర్భాగ్యమే కాకుండా, ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్య. ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ ఇటువంటి నీచ వ్యాఖ్యలను ఖండించాలి.అంబటి రాంబాబు గారు వెంటనే తన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో అయినా రాజకీయ హద్దులు, సంస్కారాలు పాటించాలని డిమాండ్ చేస్తున్నాను.

## అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి

### – రాజుగుంట నరసింహా



చిట్వేలి మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసిపి నేత అంబటి రాంబాబు చేసిన వాఖ్యలు సరికాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కి అంబటి రాంబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని చిట్వేల మండలం టిడిపి యువ నాయకులు రాజుకుంట నరసింహా డిమాండ్ చేశారు. రాజు కుంట నరసింహ, మాట్లాడుతూ 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి ప్రపంచ దేశాల్లో తెలుగువారికి గుర్తింపు తీసుకు వచ్చిన వ్యక్తి దేశ రాజకీయాలను శాసించగల వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అని ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశంలో ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్న వ్యక్తిని వైసీపీ నేత అంబటి రాంబాబు, దూషించడం అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,కి అంబటి రాంబాబు, బహిరంగ క్షమాపణ చెప్పాలని రాజుకుంట నరసింహ డిమాండ్ చేశారు.

### మాజీ ఎమ్మెల్యే రఘురాంరెడ్డిపై

# తీవ్రస్థాయిలో మండిపడ్డ ఎమ్మెల్యే పుట్టా

**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి విద్యుత్ శాఖలో షిఫ్ట్ ఆపరేటర్ల ఉద్యోగం ఒక్కొక్కరి దగ్గర ఐదు నుంచి పది లక్షల రూపాయల డబ్బు తీసుకున్నారు. బ్రహ్మంగారిమఠంలో విద్యుత్ సబ్ స్టేషన్ నేను ముఖ్యమంత్రి దగ్గర మంజూరు చేపిస్తే అక్కడి ఆపరేటర్ల దగ్గర లక్షల రూపాయలు దోచుకున్నావు. వారిని ఉద్యోగం నుండి తొలగిస్తామని చెబితే వారు డబ్బులు ఇచ్చి ఉద్యోగాల్లో చేరామని కుటుంబాలు రోడ్డున పడతాయని ప్రాధేయపడ్డారు. మానవత్వంతో వారిని ఉద్యోగాల్లో కొనసాగింపు చేశాను. నేడు మా ప్రభుత్వంలో ఆరు మందికి షిఫ్ట్ ఆపరేటర్ల పోస్టులు ఒక్క రూపాయి తగలకుండా ఉచితంగా ఉద్యోగం ఇవ్వడం జరిగింది.

పసుపు లో మీరు ఎంత కమిషన్ తీసుకున్నావ్, ఉల్లి పరిహారం లో నేను ఎంత తీసుకున్న అన్నది ప్రజల్లో చర్చకు సిద్ధమా. రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో అవినీతి గురించి మాట్లాడావు కార్యాలయం చిన్నగా ఉండి కార్యాలయం కట్టాలని అక్కడికి వెళ్ళాము. మేము డబ్బులు తీసుకుంటే ధర్నా చేయండి. పనులకు ముందే పర్సెంట్ తీసుకున్న వ్యక్తి మీరు. 10 శాతం పెర్సెంటేజ్ ఇచ్చాకే టెండర్. పనులు మీ లీడర్ లకు ఇచ్చారా బయట వ్యక్తి కి ఇచ్చిన కమిషన్ తీసుకున్నావ్. వాళ్ల పార్టీ లో ఉన్న వ్యక్తులు అవినీతి చిట్టా ఇచ్చారు. 92 కోట్లు నగదు రూపం లో తీసున్నట్టు చిట్టా చూపించిన ఎమ్మెల్యే.మాచునూరు చంద్ర కోట్ల రూపాయలు లంచం ఇచ్చానని చెప్పాడు ఎందుకు కడించలేదు. వీరనారాయణ రెడ్డి నిజాయితీ గా మీ పార్టీ కి కష్టపడితే మీరే వెన్నుపోటు పొడిచారు.

రిజిస్ట్రేషన్ కార్యాలయం లో బెదిరించి లంచం తీసుకుని భూములు దోచుకున్నది మీరు.

నాగసాని పల్లె దగ్గర భూమి మీది కాదు అంటే మీరు ప్రభుత్వం కు ఇస్తే సన్మానం చేస్తా అని చెప్పా. .మొన్న విద్యుత్ వాళ్ళు తీసేస్తే వాళ్లకు ఎందుకు ఫోన్ చేసావ్.

మీ ఊరిలో 85 ఎకరాల చాపల చెరువు భూమి అనుభవం నువ్వు ఆన్లైన్ లో ఉన్న వారు మరణిస్తే వాళ్ల వారసుడు కు రావాలి నీకెలా వచ్చింది అనుమతి ఉందా. నువ్వు మోసగాడివి.

రఘురామ్ రెడ్డి కి మోకాళ్ళలో బుద్ధి ఉంది సైబర్ కేసు లో లాగిన్ లింక్ ఓపెన్ చేస్తే హ్యాక్ అయినది.నేను మోసగాన్ని కాదు కాబట్టే కేసు పెట్టాను. మోసపోయిన దానికంటే కోట్ల రూపాయలు ఇస్తామన్నా కేసు విరమించు కోలేదు నాలా మోసపోవద్దని ఆది నా నిజాయితీ. 450 కోట్ల రూపాయలు హాకర్ లు మోసం చేసి జైలు లో ఉన్నారు. నువ్వు మోసగాడికే మోసగాడివి నేను కాదు. వ్యాపారం చేసుకోవద్దని చెప్పడానికి నువ్వు ఎవరు ఆది నా ప్రవృత్తి. నువ్వు మీ నాయకుడు దగ్గర డబ్బులు తీసుకోని ప్రజల కు ఇవ్వకుండా తలపై చెయ్ పెట్టి మిగుల్చుకున్నావు. 2011నుంచి రాజకీయం నిజాయితీ గా చేస్తున్న నువ్వు ఇంట్లో కూర్చొని కమిషన్ తీసుకుంటావ్.

నెను సచివాలయం లో పని కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కోసం అభివృద్ధి పనులు కోసం తిరుగుతున్నా అని ప్రజల కు బాగా తెలుసు. నా తమ్ముడు ప్రభాకర్ కు 2005 లో పట్టా ఇచ్చారు అనుభవం లో ఉన్నాడు నువ్వు ఏదో చేయాలని చుస్తే అన్నీ రికార్డు లు ఉన్నాయ్ కాబట్టి కోర్టు నుండి ఆర్డర్ తెచ్చుకున్నాడు.

మా కార్యకర్తలు బాధపడుతున్నారని చెప్పడానికి నీకేం సంబంధం తిరుపాల్ రెడ్డి రిగ్ చేసే మొగాడు అతన్ని తీసేసి లంచం కోసం దించావ్.

వీరనారాయణ రెడ్డి,చంద్ర ను నాశనం చేసావ్.మీ పార్టీ వాళ్ళు పోటీ పెట్టి నీపై గెలిచారు. ఇడ మడక వద్దా టెంకాయ కొడితే తప్పేంటి అందరు కొడతారు.

మీ కొడుకు తహసీల్దార్ కార్యాలయం లో కుర్చీ లో కూర్చొని పెత్తనం చేయలేదా. ఇసుక ను ఒక నాయకుడు ను అడ్డం పెట్టి దోచుకున్నావ్. అవినీతి నువ్వు చేస్తూ నువ్వు నన్ను మాట్లాడతావు.

ప్రజల సమస్య లు లోకల్ నాయకుడు కు చెప్పండి లేదా నా పి ఏ కు చెప్పండి అని నా నెంబర్ ఇచ్చాను.

నియోజకవర్గం కు గురుకులం తెచ్చాను కావాలి అని పట్టుబాట్టి తెచ్చినవి ఒకటి చెప్పు. మునిసిపల్ కార్యాలయం నేను తెచ్చింది ఓపెన్ నువ్వు చేసావ్.

మఠం లో గురుకుల పాఠశాల వేరే చోటికి వెళ్ళింది నేను తెప్పించాను. నాగసానిపల్లె దగ్గర ఆచారి పేరుతో క్వారీ తీసుకుని గగ్గితిప్ప వద్ద ఎందుకు వారిలో వద్ద గ్రావెల్ అమ్ముకున్న వ్యక్తి రఘురాం రెడ్డి.

మా నాయకులుకు ప్రియరిటీ ఇవ్వలేదని మీరు ఎలా చెబుతారు నా కోసం కష్టపడ్డ వ్యక్తులు వారు.

ప్రజలు భూ సమస్యలపై రఘురాం రెడ్డి గారిని సంప్రదిస్తే వారి ఇంటికి వెళ్ళని లోపే ఎమ్మార్వో నుంచి వారికి నోటీసులు ఇస్తారు. నోటీస్ తీసుకున్న వారు ఎమ్మార్వో ను కలిస్తే వెళ్లి రఘురాం రెడ్డిని కలవమని చెబుతారు సాయంత్రానికే డబ్బులు తీసుకుని వారి సమస్య పరిష్కారం చేస్తారు అంత ఇంటెలిజెంట్ మీరు.. ఇది నేను చెప్పేది కాదు ప్రజలే చెప్పారు.

బ్రహ్మంగారిమఠం మండలంలో ఎమ్మార్వో ను చేతిలో పెట్టుకుని ఒక వ్యక్తి భూమిని తీసేందుకు 50,000 ఎక్కించేందుకు 50,000 బేరం పెట్టి అందులో పర్సెంటేజీ తీసుకునేవారు.ప్రజలు ఈ విధానాల వల్ల ఎన్నో కొట్లాటలు హత్యలు జరిగాయి.

చాపాడు పోలీస్ స్టేషన్ పక్కన బ్రాహ్మణుడు భూమిని తక్కువ ధరకు తీసుకొని 10 కోట్ల రూపాయలకు అమ్ముకున్నావు.అది మోసం కాదా. వైసీపీ కార్యకర్త వాటర్ ప్లాంట్ ను తీసేయలేదని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. నేను ఎన్ని దేవాలయాలకు సందా ఇచ్చాను ఆయన ఎన్ని దేవాలయాలకు సందా ఇచ్చారు మైదుకూరు సెంటర్లో చర్చ చేద్దాం.

నేను మీలాగా వేరే నాయకుల్ని చందా ఇవ్వమని చెప్పను నా జోబిలో డబ్బులు ఇస్తాను.

బ్రహ్మంగారి మఠంలో భూముల విషయంలో నా ప్రజలు ఇబ్బంది పడవద్దు అని 100 మందిని వేసి వ్యవస్థను నడిపిస్తున్న. మీరు 40 సంవత్సరాల నుండి రాజకీయాల్లో ఉన్నారు ప్రసాదం స్కీమ్ అంటే మీకు తెలుసా.

మైదుకూరులో ఒక బంగారు దుకాణంలో దొంగతనం జరిగితే దానికి ఆధారాలు లేకపోతే మైదుకూరు పట్టణమంతా 20 లక్షల రూపాయలు సొంత డబ్బు ఇచ్చి ఏర్పాటు చేశాను.మైదుకూరుకు డయాలసిస్ సెంటర్ వచ్చేందుకు ఎంతో కష్టపడి మంజూరు చేపించాను.నువ్వేమైనా నాకు ఓట్లు వేశావా నాకు ప్రజలు వేశారు ప్రజలకు సమాధానం చెబుతా. అభివృద్ధికి సహకరిస్తానన్నాను ప్రజల సమస్యలు ఏవైనా చెబితే పరిష్కారం చేస్తానన్నాను.

ఏది శాశ్వతం కాదు ఉన్నంతవరకు శాశ్వతమైన పనులు చేయాలి. గ్రామాల్లో స్మశానాలు ఎన్నో కబ్జాకు గురైతే వాటిని అన్నిటినీ పరిష్కరించి నేడు అభివృద్ధి చేస్తున్నాం. నాకు పార్టీలతో పనిలేదు అందరూ సమానమే. అభివృద్ధికి నేను ఎప్పుడు సహకరిస్తాను చిల్లర రాజకీయాలు అవినీతి గురించి మాట్లాడితే మీకు విలువ పోతుంది. నిజాయితీగా పనిచేస్తే ప్రజలు ఆదరిస్తారు లేదంటే ఇంటికి పంపిస్తారు అని విమర్శించారు.

## అవ్వ తాతల ముఖాల్లో ఆనందం..

### – పింఛన్ల పంపిణీలో ఆలయ చైర్మన్ సుబ్బరాజు యాదవ్

సంబేపల్లి మేజర్ న్యూస్ : పండుగ వాతావరణం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం అవ్వ తాతల ముఖాల్లో ఆనందం వెల్లువిరుస్తోందని దేవరాయ నల్ల గంగమ్మ ఆలయ చైర్మన్ కూనాసి సుబ్బరాజు యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ భరోసాఫ్ఫుర్ల కార్యక్రమంలో భాగంగా ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఒకటో తేదీ ఆదివారం రావడంతో ఒక్కరోజు ముందే లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం చంద్రబాబు నాయుడు యొక్క గొప్పతనం అన్నారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్లను నేరుగా లబ్ధిదారుల చేతుల్లో పెట్టి భరోసా ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. చంద్రబాబు నాయుడు విజనరి లీడర్ అని ఆయన పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ కాలనీ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండమర్ల రామచంద్ర నాయుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మట్లి శ్రీనివాసులు నాయుడు, గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కె. యోగేంద్ర నాయుడు, పెన్షన్స్ దారులు పాల్గొన్నారు.



# రోడ్డుపైకి చేరిన మురుగు నీరు..

**- ఇక్కట్లకు గురవుతున్న ప్రజలు**



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక 10వ వార్డు శ్రీరాములపేటలో రోడ్డు పైకి మురుగు నీరు చేరి, ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. కాగా సంబంధిత కౌన్సిలర్లు కానీ, మున్సిపల్ సిబ్బంది కానీ పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు తెలిపారు. వివరాల్లోకెళితే.... పట్టణ పరిధిలోని శ్రీరాముల పేటలో కాన్పులాసుపత్రి ప్రక్కన వున్న సందులో మురుగు నీరు రోడ్డు పైకి చేరింది. దీంతో దుర్గంధం వలన స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. దీంతో పాటు ఈ వీధిలో సచివాలయం వుండటంతో ఇటుగా వచ్చే వారికి, పాదచారులకు, ఈ రోడ్డు గుండా గాంధీ రోడ్డు, శివాలయం సెంటర్ వైపు వెళ్లే వాహనదారులు కూడా ఈ మురుగునీరు రోడ్డు పైకి చేరడం వలన ఇబ్బందులకు గురవుతున్నారు. దాదాపు గత 2 రోజుల నుండి ఇదే దుస్థితి వుందని స్థానికులు తెలుపుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే దోమలు వృద్ధి చెంది తమకు జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలుతాయని స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. కాగా వార్డు కు చెందిన టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి, నల్లబోతుల నాగరాజు విషయాన్ని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళినా చర్యలు ఇంతవరకు లేవని పేర్కొన్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్పందించి ఈ పరిస్థితిని క్రమబద్దీకరించి తమను దుర్గంధం, అంటువ్యాధుల నుండి కాపాడాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. కాగా ఈ దిశగా మున్సిపల్ అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే..

# అన్నమయ్య ప్రాజెక్ట్ బాధితులకు న్యాయం చేయాలి



నందలూరు మేజర్ న్యూస్ : రాజంపేట అసెంబ్లీ బిజెపి కార్యక శనివారం తిరుపతి లోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం నందు రాయలసీమ జోనల్ స్థాయి 'జనతా వారధి" కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి అతిథులుగా తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాసులు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, ముఖ్యఅతిథిలుగా ఆదోని బిజెపి ఎమ్మెల్యే యుతులు పార్థసారధి హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా నాగోతు రమేష్ సూచన, సలహా మేరకు ఫిబ్రవరి నెలలో జరగబోవు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో రాజంపేట రూరల్ మండలంలో గల అన్నమయ్య డ్యామ్ 2021 నవంబర్‌లో జరిగిన ప్రమాదంలో నష్టపోయిన, ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఇప్పటికే సరైన న్యాయం జరగలేదని వాదనను అసెంబ్లీలో ప్రస్తావించమని ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి ని కోరడం జరిగినది. ఈ కార్యక్రమం కు రాజంపేట అసెంబ్లీ నుండి నరేంద్ర గౌడ్ వీరబల్లి, ఆదినారాయణ , విబిజి రామ్ జిల్లా కో కన్వీనర్ హాజరు కావడం జరిగింది.

# జాతీయ స్థాయిలో విస్డం స్కూల్ విద్యార్థుల ప్రతిభ



నందలూరు మేజర్ న్యూస్: జాతీయ స్థాయిలో విస్డం స్కూల్ విద్యార్థుల ప్రతిభ నేషనల్ స్టూడెంట్స్ ఇన్నోవేషన్ చాలెంజ్ 2026 సీజన్ 9 భాగంగా బెంగళూరులో నిన్న నిర్వహించిన ఫైనల్స్ లో విస్డం స్కూల్ విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల కరస్పాండెంట్ వలిమి రాధా తెలిపారు. పాఠశాల చెందిన విద్యార్థులు వి. మనోజ్ఞ సాయి, ఎస్. షహనాజ్ లు ఉత్తమ ప్రతిభ ప్రదర్శించారు, జాతీయస్థాయిలో 15 టీములు పాల్గొనగా వీరు ద్వితీయ స్థానం పొందారు, వీరు పర్యావరణం, ప్లాస్టిక్ రీసైకిల్ యూస్ గురించి చక్కటి ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా విస్డం స్కూల్ కరస్పాండెంట్ వలిమి రాధా , ఉపాధ్యాయులు, తోటి విద్యార్థిని, విద్యార్థులు వారిని అభినందించారు.

# మట్టి మసీదు వీధిలో పింఛన్ ల పంపిణీ

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్**: పేద ప్రజల సేవలో కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రొద్దుటూరు శాసన సభ్యులు నంద్యాల వరద రాజుల రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆదేశానుసారం టీడీపీ మైనారిటీ నాయకులు నూరి ఆధ్వర్యంలో 25 వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు మరియు కిడ్నీ సంబంధిత వ్యాధులకు సంబంధించిన వారికి పెన్షన్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి నాయకులు ఇస్మాయిల్, హర్ష వర్ధన్, జాఫర్ హుస్సేన్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పేదల సేవే పరమావధిగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

## డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి..!

**- పేదల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అంది చేత..**

**- ప్రజాసేవే పరమావధిగా తమ ఇంటి ముందుకొచ్చిన అభిమాన నేతకు జననీరాజనాలు పలికిన ప్రజలు..**

**బద్వేల్ మేజర్ న్యూస్ :** పేదల సేవే పరమావధిగాఎన్టీఆర్ భరోసా పింఛన్లు కార్యక్రమాన్ని డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఒకటో తేదీ సెలవు దినం కావడంతో నిరుపేదలైనటు వంటి వృద్ధులు వికలాంగులు పింఛన్ లపై ఆధారపడి జీవనం సాగించే ప్రజలు ఇబ్బందులు గురికాకుండా ఉండేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జనవరి 31వ తారీఖున ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం ద్వారా పింఛన్లు పంపిణీ చేశామని డిసిసి బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. పింఛన్ల పంపిణీకార్యక్రమంలో భాగంగా బద్వేల్ మున్సిపాలిటీ 25ఛ26 వార్డులో భావనారాయణ నగర్ లో ఈ నెల పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 25 వ వార్డు టీడీపీ కౌన్సిలర్ నాగిరెడ్డి శివమ్మ, టీడీపీ నాయకులు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్, టీడీపీ నాయకులు అరవ శ్రీనివాస రెడ్డి,మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, బద్వేలు మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు బీరం జయరామి రెడ్డి, మాజీ కౌన్సిలర్ అశోకరాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజులపల్లి శంకర్ రెడ్డి,విద్యాకమిటీ చైర్మన్ శ్రీనివాసులు, చింతవాండ్ల పల్లె బోవిళ్ళ నరసింహారెడ్డి, టీడీపీ నాయకులు 25 వ వార్డు ఇంచార్జి నాగిరెడ్డి జనార్దన్ రెడ్డి, లక్ష్మీనారాయణ , శ్రీనివాసులు , మీరయ్య మరియు సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు పంపిణీ చేసి, ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి . ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




**పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు**

# కే .వేలవారిపల్లె శివాలయం వద్ద ఆక్రమణలు తొలగించండి

**- జై హిందుస్థాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వంగళ గోవర్ధన్ రెడ్డి**

పులివెందుల మేజర్ న్యూస్:పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కే వెన్నవారిపల్లెలో ఉన్నటువంటి శివాలయం వద్ద కొంతమంది రోడ్డు కట్టంగా నిర్మాణాలు చేస్తున్నారని వాటిని అడ్డుకోవాలని జై హిందుస్థాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వశీగళ గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలో శనివారం ఆయన ఒక ప్రకటన ఈ మేరకు విడుదల చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆలయం చుట్టుపక్కల ఉన్నటువంటి రోడ్లు మొత్తాన్ని ఆక్రమించడం జరిగిందన్నారు. అంతేగాక ఈ రోడ్డు మార్గం గుండా శివరాత్రికి, ఉగాది, శ్రీరామ నవమి పండగల సందర్భంగా దేవతలు ఊరేగిశేపు కార్యక్రమాలు ఉంటాయని ఈ ఆక్రమణల వల్ల వాటికి భంగం వాటిల్లుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ సి ముని కుమార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ తదితరులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన వివరించారు. వెంటనే అధికారులు తగిన చర్యలు తీసుకొని వారికి నోటీసులు ఇచ్చి అక్రమ నిర్మాణాలను అడ్డుకొని కూల్చివేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# పెన్షన్ పంపిణీ...

**- పాల్గొన్న తెదేపా నాయకులు**



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : కడప నగరంలోని 11వ డివిజన్ మృత్యుంజయ కుంట 218 బూతు ఏరియాలో శని వారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి 11వ డివిజన్ ఇన్చార్జి జి. శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో 218 బూత్ కన్వీనర్ జి. వేణుగోపాల్ , సచివాలయ సిబ్బంది వెంకటరమణ తో కలిసి లబ్ధిదారులకు పింఛన్లను స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే పింఛన్లను పెంచి, పేదల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారుల ముంగిటకే పింఛన్ అందుతుండటం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్లమెంటరీ స్థాయిలో విద్యార్థులకు సైన్స్‌ఫేర్ పోటీలు

నందలూరు మేజర్ న్యూస్:స్వర్ణంధ్రా మదర్ ల్యాండ్ విక్టరీ స్కౌట్ గ్రూప్ నందలూరు ఆధ్వర్యంలో 27 వ వార్షికోత్సవమ్ సందర్భమున రాజంపేట పార్లమెంట్ స్థాయిలో హై స్కూల్ విద్యార్థిని - విద్యార్థులకు శనివారం ఉదయం 10-30 గంటలకు విస్డం స్కూల్ లో సైన్స్ ఫేర్,పోటీలు నిర్వహిచడ జరిగినది, ఈ పోటీలలో 13 స్కూల్ లు పాల్గొన్నవి. జ్ఞాపకార్థం క్రీ"శే" డాక్టర్ అరిగె సుబ్రహ్మణ్యం అన్నమయ్య యూనివర్సిటీ, ,జ్ఞాపకార్థం. ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవముఖ్య అతిధి కంభం జితేంద్ర కుమార్, ఇంగ్లీష్ టీచర్, జడ్పీ హై స్కూల్, పివిజి పల్లి,పుల్లంపేట, జి. రాగ సుధా సైన్స్ టీచర్, జడ్పీ హై స్కూల్, నందలూరు. పి. మహేష్, జిల్లా కార్యదర్శి సిపిఐ, నందలూరు, ఓలిమి రాధ సి కరెస్పాండెంట్ విస్ డమ్ స్కూల్, యమ్. హర్ష, మేనేజర్,టాటా మోటార్ వెహికల్స్, రాజంపేట, క్రీడా, విద్యా,ం సాంస్కృతిక మేనేజర్, వేపగుంట సాంరాజ్, యమ్. అభిషిక్, కంప్యూటర్ సైన్స్, విభా ఎదురైడ్స్, ఎరిపాపయ పల్లి, నందలూరు. సహకరించిన ఉపాధ్యలు విష్ డమ్ స్కూల్. స్కౌట్ సభ్యులు:- కె. సౌందర్య రాజ్, సి. రూపేష్, ఆర్. జయకుమార్, యశ్వంత్, ఫణిత, ఇబ్రహీం, యుగంధర్, పూర్ణేశ్, రాఘవేంద్ర, పాల్గొన్నారు.



## పెన్షన్ పంపిణీ

లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ : లక్కిరెడ్డిపల్లి మండలం అప్ప కొండయ్య గారి పల్లి గ్రామం చింతకుంటపల్లి,గంగనపల్లి గ్రామాలలో ఒక్కరోజు ముందుగానే పింఛన్ పంపిణీ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనుముల మదన్ మోహన్ పాల్గొని అర్హులైన పేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యనమల మదన్ మోహన్ మాట్లాడుతూ శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే పింఛను పెంచి పేదల జీవితాలలో వెలుగులు నింపారని ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది అని తెలిపారు. ప్రతి నెల ఒకటో తారీకు తేదీన తెల్లవారక మునుపే లబ్ధిదారుల ఇంటి ముంగిటికే పంపిణీ చేయడంతో పేదల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడ శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని మండలంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే మంత్రి సోదరులతో చర్చించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షపినాయక్ , మండల కార్యదర్శి అమీర్ భాష ,మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ గారు, గురుస్వామి వెంకటేశ్వర్లు యాదవ్, బాలి పెద్ద రెడ్డయ్య యాదవ్, ఆంజనేయులు, చింతకుంటపల్లి బాబు,బిజెపి కృష్ణయ్య, మహిళా నాయకురాలు లలితమ్మ,ముక్తార్ అహ్మద్, టోస్ డీలర్ అన్వర్ భాష, రిజ్వాన్, అహ్మద్ అలీ, రెడ్డప్ప ఉమామహేశ్వర్ రెడ్డి,గంగన్నపల్లి కిరణ్, సయ్యద్ మసూద్, ఫీల్డ్ అసిస్టెంట్ రమణ,పెండెం రామాంజనేయులు, ఆదిమూలం గంగయ్య, కుర్ర సునీల్,వట్టికాళ్ళ రమణ, సహదేవ,ఎర్రగుడి రాజా, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి లిఫ్ట్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం

**- జనసేన జిల్లా పార్టీ కార్యదర్శి**



**పీలేరు మేజర్ న్యూస్** : పీలేరు మార్కెటింగ్ విలేకరుల సమావేశంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కలప రవి మరియు మండల అధ్యక్షుడు మోహన్ కృష్ణ మాట్లాడుతూ పీలేరు పట్టణముందు వంద పడకల ఆసుపత్రి నుంచి మన ప్రియతమ నాయకులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆస్పత్రికి లిఫ్ట్ సౌకర్యం లేని దానివల్ల రోగులు చాలా ఇబ్బందులు పడుతూ విషయాన్ని గమనించి ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఆస్పత్రికి 35 లక్షల 60000 మంజూరు చేయడం జరిగింది. అందుకుగాను మన ప్రియతమ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరు నారా చంద్రబాబునాయుడుకి మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ కి మన స్థానిక ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కి జనసేన తరపున కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో మాట్లాడుతూ పేదల కోసం నిరంతరం సేవ చేయడంలో నల్లారి బ్రదర్స్ ముందుంటారని తెలపడం జరిగింది కావున నిరంతరం నియోజకవర్గ కోసం పాటుపడుతూ ప్రజల శ్రేయస్సు తన ముఖ్యమని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ఏ కష్టం వచ్చినా నేనున్నాను నియోజకవర్గంలో పలికే వ్యక్తి మన నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కి మరొక్కసారి హృదయపూర్వక కృతజ్ఞలు తెలియజేస్తున్నాము ఇట్లు జనసేన పార్టీ ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోహన్ ,మండల ఉపాధ్యక్షుడు గురు మోహన్ మండల ప్రధాన కార్యదర్శి గజేంద్ర, జనసేన నాయకులు , కూటమి నాయకులు అభినందన తెలపడం జరిగింది.

## గ్రంథాలయ ఉద్యోగి గోపాలకృష్ణ సేవలు ప్రశంసనీయం

**- వై.వి.యూ రిజిస్ట్రార్ .పుత్త పద్మ**

**పెండ్లిమర్రి మేజర్ న్యూస్:** గ్రంథాలయ ఉద్యోగి గోపాలకృష్ణ విధుల పట్ల బాధ్యత వ్యవహరించారని యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ పుత్త పద్మ ప్రశంసించారు. విశ్వవిద్యాలయంలో అబ్దుల్ కలాం సెంట్రల్ గ్రంథాలయంలో ఆఫీస్ సబార్డినేట్. ఎన్ గోపాలకృష్ణ శనివారం పదవీ విరమణ చేయడంతో గ్రంథాలయం అసిస్టెంట్ గ్రేడ్ 1. బి ప్రసాద్ రావు. గ్రంథాలయం అసిస్టెంట్ గ్రేడ్1 ఆర్ విజయ్ కుమార్. ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి రిజిస్ట్రార్. పి పద్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పదవి విరమణ చేసిన గోపాలకృష్ణకు శాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఉద్యోగరీత్యా పదవీ విరమణ చేయడం తప్పని పరిస్థితి అయినా వారు చేసిన సేవలను గుర్తుపెట్టుకుంటామని తెలిపారు. గోపాలకృష్ణ సేవలను కొనియాడారు. విశ్వవిద్యాలయంలో టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులు పదవి విరమణ చేసిన వారి సేవలు గుర్తుండే విధంగా ప్రతి డిపార్ట్మెంట్లో ఫోటోలతో కూడిన ఫైల్ ఏర్పాటు చేసే విధంగా చూస్తామని తెలిపారు. గ్రంథాలయాన్ని చక్కగా నిర్వర్తిస్తున్నందుకు గ్రంథాలయ సిబ్బందిని అభినందించారు. లైబ్రరీ అసిస్టెంట్లు. బి ప్రసాద్ రావు. ఆర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయంలో ప్రతి పుస్తకాన్ని భద్రపరచడంలో గోపాలకృష్ణ చక్కగా విధులను నిర్వర్తిస్తూ వచ్చారని వారు కొనియాడారు. ఆప్కా స్ యూనియన్ నాయకులు కొండారెడ్డి. అనిఫ్ మాట్లాడుతూ ఎక్కడ పనిచేసిన అక్కడ మంచి సేవలు అందిస్తూ మా సహచర ఉద్యోగి గోపాలకృష్ణ పదవీ విరమణ చేయడం తమకు బాధిస్తుందని మదన పడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కార్యాలయ సూపరింటిండెంట్ శ్రీనివాస ప్రసాద్. జూనియర్ అసిస్టెంట్. శివరాం ప్రసాద్. లైబ్రరీ జూనియర్ అసిస్టెంట్లు ఆంజనేయులు. గోవింద నాయక్. శివకుమారి. పవన్ కుమారి. రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బంది వీరయ్య, వెంకటసుబ్బయ్య పలువురు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కొండా రెడ్డి.అనిఫ్, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీఎం రమేష్‌ను చంపిన దుండగులను అరెస్టు చేయాలి

**- ఎండిపిఎస్ ముల్లంగి చంద్రయ్య**



పీలేరు, మేజర్ న్యూస్ : కర్నూలు జిల్లా బొందిమడుగుల గ్రామంలో ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు టి యం రమేష్ మాదిగల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ దళితులు పక్షాన నిలబడి సమస్యలు పరిష్కార దిశగా ఉద్యమాల చేస్తున్నటువంటి నాయకుడును ఈరోజు అతి కిరాతకంగా రాడ్లతో దాడి చేసి ట్రాక్టర్ తో తొక్కించి చంపడం ఎంతవరకు సమంజసం అని ఎండిపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ముల్లంగి చంద్రయ్య ఈ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలములోనే దళితులపైన ప్రత్యేకంగా మాదిగలను చంపడం చర్యగా మేము భావిస్తున్నాం రాష్ట్రవ్యాప్తంగా మాదిగల ఓటుతో గద్దెకి ఎక్కిన చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ దళితుల మీద దాడులు జరుగుతుంటే చంపుతుంటే మీరు నోరు మెదపట్లేదు అంటే చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎండిపిఎస్ రాయలసీమ జిల్లాల కన్వీనర్ అమృతపురి శ్రీనివాసులు అన్నమయ్య జిల్లా ఎండిపిఎస్ గౌరవాధ్యక్షులు ఏ నాగేశ్వరయ్య కె.వి పల్లి ఎండిపిఎస్ మండల అధ్యక్షుడు ఇరుపలపాట ఆంజనేయులు అమృతపురి అశోక్ సామ్రాట్ ఎండిపిఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయించే విప్లవ సూర్యుడు గద్దరన్న



**పీలేరు మేజర్ న్యూస్:** ప్రజా యుద్ధనౌక గద్దరన్న 78 వ జయంతిని పురస్కరించుకొని నేడు అన్నమయ్య జిల్లా ,పీలేరు పట్టణంలో స్థానిక బాస్ కార్యాలయం నందు భారతీయ అంబేద్కర్ సేన నాయకులు పల్లెపోగు హరినాధ ఆధ్వర్యంలో గద్దర్ అన్న జయంతినీ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ జిల్లాల ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీల రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు , మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్ ముందుగా గద్దర్ అన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలకుంట శ్రీనివాసులు, తుమ్మల ధరణి లేకపోవడం చాలా బాధాకరం విషయమని, బహుజన వర్గాల ప్రజల యొక్క అభ్యున్నతి కోసం అనునిత్యం శ్రమిస్తూ, తన శరీరంలో ఒక బుల్లెట్ ఉండిన అంబేద్కర్ గారి ఆశయ సాధన కొరకు బహుజన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగు నింపడానికి తన ప్రాణాన్ని వర్గాల ప్రజలు రాజ్యాధికారం వైపు ప్రయాణించాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు పల్లె పోగు హరినాధ, ముల్లంగి గురవయ్య, రామకృష్ణ మాల మహానాడు నాయకులు చిరంజీవి , రాజేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు నువ్వు మనిషివేనా?

**- నీ వ్యాఖ్యలు చూస్తే నీ కుటుంబ సభ్యులు కూడా సిగ్గుపడుతారు**
**- టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి ఆగ్రహం**

**వేంపల్లె మేజర్ న్యూస్:** ఏపి సిఎం చంద్రబాబుని వ్యక్తిగతంగా విమర్శించిన అంబటి రాంబాబుని ఎవరూ ఒక మనిషిలా చూడటం లేదని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. అంబటి వ్యాఖ్యల నేపథ్యంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సభ్యత, సంస్కారం అన్నవి ఏ కోశానా రాంబాబుకు లేనట్టు కనిపిస్తున్నాయన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజంగా ఉంటాయన్నారు. గతంలో కూడా వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబును, కూటమి నాయకులను ఇష్టానుసారం దూషించారన్నారు. అప్పుడే వీటిపై వైఎస్ జగన్ ఖండించి ఉంటే.. రాంబాబు వంటి వారు ఇంత బరితెగించి మాట్లాడి ఉండేవారు కాదన్నారు. ఆయన వ్యాఖ్యలు కనీసం కుటుంబ సభ్యులైనా హర్షిస్తారా అని నిలదీశారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని.. లేదంటే రాష్ట్రంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి కూడా ఆయన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసి.. తన సంస్కారాన్ని కాపాడుకోవాలని రామముని రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వీరభద్ర, వేంపల్లె పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, క్లస్టర్ ఇంచార్జీ మహమ్మద్, బీసీ నాయకులు దక్కారమేష్, మడక శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ విద్యాసాగర్ వారి ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- డాక్టర్ కే.వి. సాయి కిషోర్ పిలుపు**



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని రమణప్ప సత్రం పాఠశాల భవనంలో ఆదివారం డాక్టర్ విద్యాసాగర్ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పులివెందుల శ్రీరామహాల్ రోడ్డులోని సాయి శ్రీ ఫిజియోథెరపీ వైద్యులు, పులివెందుల ఫిజియోథెరపీ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కే.వి. సాయి కిషోర్ తెలిపారు. శనివారం నిర్వహిం చిన మీడియా సమావేశంలో డాక్టర్ సాయి కిషోర్ మాట్లాడుతూ, కడపకు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ విద్యాసాగర్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఎముకలకు సంబంధించిన సమస్యలు, మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, మెడ నొప్పులతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతా లతో పాటు పట్టణ ప్రజలకు కూడా ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దని, ఖరీదైన వైద్య పరీక్షలు చేయించుకోలేని పేద ప్రజలకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు. ముఖ్యంగా దీర్ఘకాలంగా ఎముకలు, కండరాల నొప్పులతో బాధపడుతున్న వారు ఈ శిబిరానికి తప్పనిసరిగా హాజరై వైద్యుల సలహాలు పొందాలని ఆయన సూచించారు.పులివెందుల ప్రాంత ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని డాక్టర్ కే.వి. సాయి కిషోర్ విజ్ఞప్తి చేశారు.



## సైబర్ నేరాల పట్ల మహిళలు జాగ్రత్త పాటించాలి

**– సిఐ హేమ సుందర్ రావు**

**కలసపాడు మేజర్ న్యూస్** మండలంలోని కలసపాడు మేజర్ న్యూస్:కలసపాడు మండలం లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్రావు కలసపాడు ఎస్సై సుభాన్ బాలికల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ హేమసుందర్ రావు మాట్లాడుతూ మహిళలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు పాటించాలని అదేవిధంగా ఉమెన్ సేఫ్టీ, చైల్డ్ మ్యారేజి, ఆన్లైన్ బెట్టింగు, 112, 1930 తదితర వాటిపై అవగాహన కల్పించి సమాజంలో బాలబాలికలు మంచి విద్యను అభ్యసించి సమాజంలో గౌరవంగా తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన తెలిపారు అదేవిధంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులు త్వరలో జరగబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి స్కూలుకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యోగి గోపాలకృష్ణ సేవలు ప్రశంసనీయం

**– వై.వి.యూ రిజిస్ట్రార్ .పుత్త పద్మ**



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : గ్రంథాలయ ఉద్యోగి గోపాలకృష్ణ విధుల పట్ల బాధ్యత వ్యవహరించారని యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ పుత్త పద్మ ప్రశంసించారు. విశ్వవిద్యాలయంలో అబ్దుల్ కలాం సెంట్రల్ గ్రంథాలయంలో ఆఫీస్ సబార్డినేట్. ఎన్ గోపాలకృష్ణ శనివారం పదవీ విరమణ చేయడంతో గ్రంథాలయం అసిస్టెంట్ గ్రేడ్ 1. బి ప్రసాద్ రావు. గ్రంథాలయం అసిస్టెంట్ గ్రేడ్1 ఆర్ విజయ్ కుమార్. ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి రిజిస్ట్రార్. పి పద్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పదవి విరమణ చేసిన గోపాలకృష్ణకు శాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఉద్యోగరీత్యా పదవీ విరమణ చేయడం తప్పని పరిస్థితి అయినా వారు చేసిన సేవలను గుర్తుపెట్టుకుంటామని తెలిపారు. గోపాలకృష్ణ సేవలను కొనియాడారు. విశ్వవిద్యాలయంలో టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులు పదవి విరమణ చేసిన వారి సేవలు గుర్తుండే విధంగా ప్రతి డిపార్ట్మెంట్లో ఫోటోలతో కూడిన ఫైల్ ఏర్పాటు చేసే విధంగా చూస్తామని తెలిపారు. గ్రంథాలయాన్ని చక్కగా నిర్వర్తిస్తున్నందుకు గ్రంథాలయ సిబ్బందిని అభినందించారు. లైబ్రరీ అసిస్టెంట్లు. బి ప్రసాద్ రావు. ఆర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయంలో ప్రతి పుస్తకాన్ని భద్రపరచడంలో గోపాలకృష్ణ చక్కగా విధులను నిర్వర్తిస్తూ వచ్చారని వారు కొనియాడారు. ఆప్కాస్ యూనియన్ నాయకులు కొండారెడ్డి. అనిఫ్ మాట్లాడుతూ ఎక్కడ పనిచేసిన అక్కడ మంచి సేవలు అందిస్తూ మా సహచర ఉద్యోగి గోపాలకృష్ణ పదవీ విరమణ చేయడం తమకు బాధిస్తుందని మదన పడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కార్యాలయ సూపరింటిండెంట్ శ్రీనివాస ప్రసాద్. జూనియర్ అసిస్టెంట్. శివరాం ప్రసాద్. లైబ్రరీ జూనియర్ అసిస్టెంట్లు ఆంజనేయులు. గోవింద నాయక్. శివకుమారి. పవన్ కుమారి. రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బంది వీరయ్య, వెంకటసుబ్బయ్య పలువురు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కొండా రెడ్డి.అనిఫ్, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారులపై టీడీపీ ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తీసుకోవాలి

- ఉపాధి హామీని నిర్వీర్యం చేసిన కేంద్రంల్లోని బిజెపికి టిడిపి మద్దతు ఉపసంహరించాలి
- భూమిలేని ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి ప్రభుత్వ భూమి పంపిణీ చేయాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్ డిమాండ్



**పోరుమామిళ్ల మేజర్న్యూస్:** పోరుమామిళ్ల స్థానిక పెన్షనర్స్ క్లబ్ ఆవరణంలో, వ్యవసాయ కార్మిక సంఘం (ఏ.ఐ. ఏ.డబ్ల్యూ.యు.)., కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం(కె.వి.పి.ఎస్.) మండల కమిటీలు సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టం యధావిధిగా కొనసాగించాలని, భూమిలేని ప్రతి గ్రామీణ వ్యవసాయ కార్మికునికి ప్రభుత్వ భూమి పంపిణీ చేయాలని "భూ సదస్సు"ను వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎన్.వీరయ్య అధ్యక్షతన జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం (ఏ.ఐ.ఏ.డబ్ల్యూ.యు.) జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్ "భూ సదస్సు" కు వచ్చిన భూములులేని నిరుపేదలను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజ చివర అంచులకు నెట్టివేయబడిన, సమాజం తరతరాలుగా నిర్లక్ష్యం చేయబడిన వివక్ష ప్రజల కోసం పాలక ప్రభుత్వాలు పని చేయాలని వారు డిమాండ్ చేశారు. 78 సంవత్సరాల స్వాతంత్రంలో రాజ్యాంగబద్ధంగా ట్రైబల్ కులాలు, షెడ్యూలు కులాలు, వెతుకుబడిన తరగతుల, మైనార్టీలకు, ప్రభుత్వాలు ఇచ్చిన కొద్దిపాటి భూ హక్కులను సైతం, గ్రామీణ ధనిక పెత్తందారి ల్యాండ్ మాఫియా రౌడీ మూకలు హరిస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఒంటరి మహిళలు అవమానాలు, కష్టాలు, కడగండ్లుతోబతుకు పోరాటాలు చేస్తున్నారని, పేదరికంలో మగ్గిపోతూ తీవ్రమైన అణిచివేతకు గురవుతున్నారని వివరించారు. ప్రజలు నేర చరిత్ర కలిగిన వారిపై నాన్ బెయిలబుల్ కింద కేసులు నమోదు చేసి, రౌడీ షీటర్లుగా నమోదు చేయాలని, ఇలాంటి నేర చరిత్ర కలిగిన వారిపై అధికారులు ఉక్కు పిడికిలి బిగించాలని కోరారు. టిడిపి ప్రభుత్వం భూ కబ్జాదారులపై స్పష్టమైన వైఖరి తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూమిలేని ప్రతి పేదకు భూమి అందే వరకు పోరాటాలు నిర్వహి స్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దస్తగిరి రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.భైరప్రసాద్, ఐద్వా మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గౌసియా బేగం,కుల వివక్షవ్యతిరేకపోరాటసంఘం (కె.వి. పి.ఎస్.) జిల్లా ప్రధానకార్యదర్శిబి.జకరయ్య పాల్గొన్నారు.